# రౌండప్ - 2014

## జనవరి

**1**

○ భారతదేశంలో ఉత్తరాది పవర్ గ్రిడ్‌ను దక్షిణాది గ్రిడ్‌తో అనుసంధానించి జాతీయ గ్రిడ్‌ను ఏర్పాటు చేసినట్లు కేంద్ర ఇంధనశాఖ ప్రకటించింది.

○ లోక్‌పాల్ బిల్లుకు రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ అమోదం లభించింది. అవినీతిని నిరోధించడమే లక్ష్యంగా రూపొందిన ఈ బిల్లుకు 2013 డిసెంబరు 17న రాజ్యసభ, తరవాతి రోజు లోక్‌సభ ఆమోదం తెలిపిన సంగతి విదితమే. ఈ బిల్లును అధికారిక గెజిట్‌లో ప్రచురించిన తరవాత కార్యరూపం దాలుస్తుంది.

○ ఆగస్టా వెస్ట్‌లాండ్‌తో కుదుర్చుకొన్న రూ.3,600 కోట్ల వివిఐపి హెలికాప్టర్ల ఒప్పందాన్ని రద్దు చేసుకొన్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది.

○ సంక్షేమశాఖలు నిర్వహించే స్వయంఉపాధి పథకాలకు లక్ష రూపాయల గరిష్ఠ రాయితీని అందించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

**2**

○ ఈశాన్య రాష్ట్రమైన అసోంలో ఇకపై భారత ప్రామాణిక సమయానికి బదులుగా 150 ఏళ్లనాటి 'చాయ్ బగాన్ సమయం' అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఇక్కడ సమయం గంటమేర ముందుకు జరుగుతుంది. భారత దేశంలోని ఈశాన్య రాష్ట్రాలకు, పశ్చిమ భాగంలో గుజరాత్‌లోని ద్వారకకు మధ్య రెండున్నర గంటల సమయం తేడా వస్తోంది.

**3**

○ భారతీ రిటైల్ సిఇఓగా రాజ్ జైన్(వాల్‌మార్ట్ ఇండియా పూర్వ అధిపతి) నియమితులయ్యారు. అలాగే పంకజ్ మడన్‌కు సిఎఫ్ఓగా బాధ్యతలు అప్పగించారు.

○ ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘానికి 31 ఏళ్లు కార్యదర్శిగా సేవలందించిన వెటరన్ క్రీడాపాలకుడు ఎల్.వెంకట్రామ్‌రెడ్డి(భాయ్ సాబ్) మరణించారు. ఈయన ఆధ్వర్యంలోనే జాతీయ క్రీడలు, ఆఫ్రో- ఆసియా క్రీడలు విజయవంతంగా జరిగాయి. పిల్లలందరూ ఇష్టపడే వేసవి శిక్షణ శిబిరాల ఆలోచన ఈయన చేసినదే.

○ అర్జున అవార్డులను ప్రదానం చేయడంలో ఎటువంటి వివాదాలకు తావులేకుండా ఉండేందుకుగాను క్రీడా మంత్రిత్వశాఖ నూతన మార్గదర్శకాలను ప్రకటించింది. వీటి ప్రకారం ఒలింపిక్స్(సమ్మర్, వింటర్, పారా ఒలింపిక్స్), ఆసియా గేమ్స్, కామన్వెల్త్ గేమ్స్ పరిధిలోకి వచ్చే క్రీడాంశాల్లో అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్‌లు, క్రీడా ఈవెంట్లలో పతకాలు సాధించినవారికి 90శాతం ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మార్గదర్శకాలు ఈ ఏడాది నుంచే అమల్లోకి వస్తాయి.

**4**

○ అండర్ -19 వన్డే టోర్నమెంట్ ఫైనల్లో భారత జట్టు పాకిస్థాన్‌పై ఘనవిజయం సాధించి టైటిల్ గెలుచుకొంది.

**5**

○ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికిల్ -డి5(జిఎస్ఎల్‌వి -డి5)ని ఇస్రో, శ్రీహరి కోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి విజయవంతంగా ప్రయోగించింది.

○ ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) నూతన అధ్యక్షుడిగా దేశు గంగాధర్ నియమితులయ్యారు.

**6**

○ పశ్చిమబెంగాల్ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ ఎ.కె.గంగూలీ తన పదవికి రాజీనామా చేశారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అయిన ఈయన కొంతకాలంగా లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

○ స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలకుగాను పింఛన్ పొందడం వారి హక్కని రాష్ట్ర హైకోర్టు స్పష్టం చేసింది.

**7**



షేక్ హసీనా

○ నిందితులు నిర్దోషులుగా రుజువైతే అది పోలీసులు, న్యాయసేవ వ్యవస్థ వైఫల్యంగా గుర్తించాలనీ, దర్యాప్తులో తప్పు చేసిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందేనని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

○ బంగ్లాదేశ్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో ప్రధానమంత్రి షేక్ హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్ పార్టీ కూటమి ఘనవిజయం సాధించింది. మొత్తం 300కి గాను 232 స్థానాలు కైవసం చేసుకొంది.

○ ఒక వ్యక్తి తల్లిదండ్రులను నిర్ధారించడానికి డిఎన్ఎ పరీక్ష కచ్చితమైనదని, చట్టంలో తెలిపిన ఆధారాలకు శాస్త్రీయ ఆధారాలకు మధ్య తేడా వచ్చినపుడు ప్రపంచ సమాజం అంగీకరించిన శాస్త్రీయ ఆధారాలదే పైచేయి అవుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

○ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, ఇంజనీర్స్ ఇండియాలో ప్రభుత్వ వాటాలను విక్రయించనున్నట్లు ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అరవింద్ మాయారాం ప్రకటించారు.

○ ప్రపంచంలో పాల ఉత్పత్తి, తయారీలో ప్రసిద్ధి పొందిన లెగ్రూప్ లాక్టలిస్(ఫ్రాన్స్) సంస్థ, ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల డెయిరీని కొనుగోలు చేసేందుకుగాను రూ.1,700 కోట్లతో ఒప్పందం చేసుకొంది. దీని ప్రకారం తిరుమల డెయిరీలో పెట్టుబడి పెట్టిన కార్లైయిగ్రోత్ క్యాపిటల్ నుంచి వాటాలను కొనుగోలు చేయనుంది.

○ శీతల గిడ్డంగుల్లో రైతులు పంట నిల్వ చేసుకొన్నందుకుగాను వసూలు చేసే అద్దెను నిర్ణయించే అధికారం జిల్లా ఉన్నతాధికారుల పరిధిలోకి రాదని, ఈ వ్యవహారాలను శాసనసభ ద్వారా నిర్ణయించాలని హైకోర్టు స్పష్టం చేసింది.

○ అణ్వస్త్రాలను మోసుకెళ్లే పృథ్వి-2 క్షిపణిని ఒడిషాలోని చండీపూర్ వద్ద ఉన్న ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్‌లోని సంచార లాంచర్ నుంచి విజయవంతంగా ప్రయోగించారు.

**13**

○ వెండితెర సీతగా ప్రసిద్ధి పొందిన ప్రముఖ నటి అంజలీదేవి మరణించారు.

○ భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న విమానాల నిర్వహణ, మరమ్మతు పరిశ్రమకు మౌలిక సదుపాయాల హోదా లభించింది.



అక్కినేని నాగేశ్వరరావు

**15**

○ భారత ప్రభుత్వాధికారులతో సహా లిబియా, రష్యాలోని సంస్థలకు భారీస్థాయిలో ముడుపులు అందించిన నేరానికి గాను నార్వేలోని 'యర ఇంటర్నేషనల్ ఎఎస్ఎ' సంస్థకు ఆ దేశ ప్రభుత్వం రూ.295 కోట్ల జరిమానా విధించింది.

○ ఎటువంటి అనుమతి తీసుకోకుండా తమవద్దే బొగ్గు గనులు ఉంచుకొన్న కంపెనీలను కేంద్ర ప్రభుత్వం ఉపేక్షించడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది.

**20**

○ టెలికాం నియంత్రణ ప్రాధికార సంస్థ (ట్రాయ్) నూతన కార్యదర్శిగా సుధీర్ గుప్తా నియమితులయ్యారు.

○ స్వయం ఉపాధి పథకంలో వికలాంగులకు మూడు శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**22**

○ ప్రముఖ చలనచిత్ర నటుడు అక్కినేని నాగేశ్వరరావు మరణించారు. ధర్మపత్ని సినిమాద్వారా సినీరంగానికి పరిచయమై సుమారు 256 తెలుగు, ఒక హిందీ, 26 తమిళ చిత్రాల్లో ఆయన నటించారు. 1991లో దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని అందుకొన్నారు. ఇంకా పద్మశ్రీ, పద్మ విభూషణ్, పద్మ భూషణ్ ,ఎన్టీఆర్ జాతీయ పురస్కారంతోబాటు రఘుపతి వెంకయ్య పురస్కారాన్ని అందుకొన్నారు.

**25**

○ ప్రఖ్యాత సినీ నటుడు కమల్‌హాసన్, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్‌కు భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించింది. ఎల్అండ్‌టి మాజీ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ దివంగత అనుమోలు రామకృష్ణకు పద్మభూషణ్ లభించింది. ప్రముఖ నటి విద్యాబాలన్, ప్రముఖ హాస్యనటుడు పరేష్ రావెల్, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సంతోష్ శివన్, క్రికెటర్ యువరాజ్ సింగ్‌లకు పద్మశ్రీ అవార్డు లభించింది. ప్రముఖ అంతరిక్ష పరిశోధకుడు రఘునాథ్ మషేల్కర్, ప్రముఖ యోగా గురువు బికెఎస్ అయ్యంగార్‌కు పద్మ విభూషణ్ లభించింది. నిర్భయ చట్టం రూపకల్పనలో ప్రధాన పాత్ర పోషించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జెఎస్ వర్మ, ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు లియాండర్ పేస్‌లకు పద్మ భూషణ్ లభించింది.

**26**

○ జన్యువులు, కణాల్లో ఉండే మైటోకాండ్రియాపై జరిపిన పరిశోధనలకుగాను ప్రముఖ వైద్యుడు, హార్వర్డ్ మెడికల్ స్కూల్ ఎంఐటి పరిశోధకుడు వంశీమూతకు భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించింది.

○ దక్షిణాఫ్రికా స్వాతంత్ర్య పోరాటంలో జీవితకాలం చేసిన సేవకుగాను మహాత్మాగాంధీ మనవరాలు ఇలా గాంధీతోబాటు మరో ఇద్దరు భారత సంతతి దక్షిణాఫ్రికన్లు సన్నీసింగ్, మాక్ మహారాజ్‌లకు 'అమదెలాకు ఫా' అవార్డు లభించింది.

**30**

○ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లును శాసనసభ, శాసనమండలి తిరస్కరించాయి. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది.

○ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా అరుణ్‌కుమార్ గుప్తా నియమితులయ్యారు.

## ఫిబ్రవరి

**1**

○ ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పదవికి విజయ్ బహుగుణ రాజీనామా చేయడంతో నూతన ముఖ్యమంత్రిగా కేంద్ర జల వనరులశాఖ మంత్రి హరీష్ రావత్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోబాటు 11 మంది మంత్రివర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.

**3**

○ డిఆర్‌డిఓ ఆర్‌సిఐ(రీసెర్చ్ సెంటర్ ఇమారత్) డైరెక్టర్ జి.సతీష్‌రెడ్డికి ప్రతిష్టాత్మక హోమీ జె బాబా స్మారక అవార్డు లభించింది.

**4**

○ అణుపార్క్‌ను ఏర్పాటు చేసేందుకుగాను శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం కొవ్వాడలో భూ సేకరణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

○ మైక్రోసాఫ్ట్ సిఇఓగా సత్య నాదెళ్ల నియమితులయ్యారు

○ భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ రాష్ట్రపతి చేతుల మీదుగా భారతరత్న పురస్కారం అందుకొన్నారు.

**5**

○ ప్రముఖ హిందీ రచయిత విశ్వనాథ్ త్రిపాఠీకి 'వ్యాస్ సమ్మాన్' పురస్కారం లభించింది.

**7**

○ సెబీ ఛైర్మన్‌గా యూకే సిన్హా పదవీ కాలాన్ని మరో రెండేళ్లు పొడిగిస్తున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ ప్రకటించింది.

**8**

○ పాకిస్థాన్ యువహక్కుల కార్యకర్త మలాలా, అమెరికాకు చెందిన జాన్ ఉడ్, నేపాల్‌కు చెందిన ఇందిరా రానామగర్‌లకు 2014కు గాను బాలల నోబెల్ పురస్కారం లభించింది.

○ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.



పుల్లెల గోపీచంద్

**9**

○ భారత ఒలింపిక్ సంఘానికి జరిగిన ఎన్నికల్లో ఐఒఎ అధ్యక్షుడిగా ఎన్.రామచంద్రన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**11**

○ నేపాల్ ప్రధానమంత్రిగా సుశీల్ కొయిరాలా ప్రమాణ స్వీకారం చేశారు.

**13**

○ ప్రముఖ ఛాయాగ్రాహకుడు, దర్శకుడిగా ప్రసిద్ధి పొందిన బాలు మహేంద్ర గుండెజబ్బుతో మరణించారు. కోకిల, మూండ్రాంపిరై చిత్రాలకు గాను ఉత్తమ ఛాయాగ్రాహకుడిగా జాతీయ అవార్డు అందుకొన్నారు. మన ఊరి పాండవులు, నిరీక్షణ చిత్రాలకు గాను ఉత్తమ సినిమాటోగ్రాఫర్‌గా నంది పురస్కారం అందుకొన్నారు. తెలుగులో నిరీక్షణ సినిమాకు దర్శకత్వం వహించారు.

**14**

○ ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేశారు.

**17**

○ సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జస్టిస్ నూతలపాటి వెంకటరమణ(ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ రాజేశ్ కుమార్ అగర్వాల్(మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి) ప్రమాణస్వీకారం చేశారు. దీనితో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 31కి చేరింది.

○ 2012-13కిగాను ఉత్తమ వారసత్వ నగరంగా తిరుపతి ఎంపికైంది.

○ ఇటలీ నూతన ప్రధానిగా 39 ఏళ్ల మెటియో రెంజీ (ఫ్లోరెన్స్ మేయర్) ఎంపికయ్యారు. యురోపియన్ యూనియన్‌లో ఇతనే చిన్న వయసు ప్రధాని కావడం విశేషం.

○ ప్రముఖ హిందీ సాహిత్యవేత్త, జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత అమర్‌కాంత్ అనారోగ్యం తో మరణించారు. ఈయన క్విట్ ఇండియ ఉద్యమ నేపథ్యంతో రచించిన 'ఇన్‌హీ హత్యారోంసే' నవలకు గాను 2007లో సాహిత్య అకాడమీ అవార్డు, 2009లో జ్ఞానపీఠ్ అవార్డు లభించాయి.

**18**

○ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు-2014కు(38 సవరణలతో) లోక్‌సభలో మూజు వాణి ఓటు ఆధారంగా ఆమోదం లభించింది.

**19**

○ రాష్ట్ర విభజనకు నిరసనగా ముఖ్యమంత్రి ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి రాజీనామా చేశారు

○ 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మధ్యంతర బడ్జెట్‌ను లోక్‌సభ ఆమోదించింది. ద్రవ్యవినియోగానికి సంబంధించిన రెండు బిల్లులకు మూజువాణి ఓటుతో ఆమోదం లభించింది.

**20**

○ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లును మూజువాణి ఓటుతో రాజ్యసభ ఆమోదం లభించింది.

**22**

○ డా. యలవర్తి నాయుడమ్మ- 2013 పురస్కారానికి గాను ప్రఖ్యాత అంతరిక్ష శాస్త్రవేత్త, గ్రహాంతర జీవుల అన్వేషకుడు, పద్మ విభూషణ్ జయంత్ విష్ణు నార్లికర్ ఎంపికయ్యారు.

**23**

○ ఆసియ అభివృద్ధి బ్యాంకు (ఎడిబి) పరిపాలన ట్రిబ్యునల్ అధ్యక్షురాలిగా లక్ష్మీ స్వామినాథన్ ఎంపికయ్యారు.

**24**

○ బ్రహ్మోస్ క్షిపణి రూపశిల్పి శివథాను పిళ్లైకి రష్యా ప్రభుత్వం 'ఆర్డర్ ఆఫ్ ఫ్రెండ్‌షిప్' పురస్కారాన్ని ప్రదానం చేసింది.

○ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా దినేశ్ కె సరాఫ్ నియమితులయ్యారు.

PDF COMPILED BY INFOTHIRST

○ కేంద్రీయ హిందీ సంస్థాన్ ఉపాధ్యక్షుడిగా యార్లగడ్డ లక్ష్మీప్రసాద్(కెనడాలో భారత సాంస్కృతిక రాయబారి)గా నియమితులయ్యారు.

**27**

○ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

**28**

○ జనరల్ మోటార్స్ భారత విభాగానికి అధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్‌గా అరవింద్ సక్సేనా నియమితులయ్యారు.

○ ప్రముఖ గాంధేయవాది, పర్యావరణవేత్త చాందీప్రసాద్ భట్‌కు గాంధీ శాంతి బహుమతి లభించింది.

○ ప్రముఖ సాహితీవేత్త, సిపి బ్రౌన్ గ్రంథాలయ పరిరక్షకుడు జానమద్ది హనుమచ్ఛాస్త్రి అస్వస్థతతో మరణించారు.

## మార్చి

**1**

○ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు-2014, ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనకు రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆమోదముద్ర వేశారు. దీనితో ఫిబ్రవరి 18న లోక్‌సభ, 20న రాజ్యసభ ఆమోదించిన ఈ బిల్లుకు చట్టబద్ధత ఏర్పడింది.

○ భారతీయ జనతా పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు, ప్రముఖ దళిత నేత బంగారు లక్ష్మణ్ అనారోగ్యంతో మరణించారు. అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. అణగారిన వర్గాల వికాసానికి ఆయన ప్రముఖంగా కృషి చేశారు.

**2**

○ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుకు సంబంధించిన అంశాలను 'ద ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ ఏక్ట్-2014' పేరుతో భారతీయ రాజపత్రంలో ముద్రించారు. ఇందులో 71 పేజీలు ఉన్నాయి.

**3**

○ కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) కొత్త ఛైర్మన్‌గా ఆర్.కె. తివారి నియమితులయ్యారు.

○ బాంబే హౌస్‌గా పేరు పొందిన టాటా గ్రూపు సంస్థల ప్రధాన కార్యాలయానికి ఐజీబీసి (హరిత భవన మండలి)నుంచి హరిత భవనాల స్వర్ణ రేటింగ్ లభించింది. ఇటువంటి గుర్తింపు పొందిన తొలి హెరిటేజ్ భవనం ఇదే.

○ లాస్‌ఏంజిల్స్‌లో జరిగిన ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవంలో '12 ఇయర్స్ ఏ స్లేవ్' ఉత్తమ చిత్రంగా ఆస్కార్ అందుకొంది. ఉత్తమ నటుడిగా మాథ్యూ మెక్‌కొనాఫ్‌గె, ఉత్తమ నటిగా కేట్ బ్లాన్‌చెట్ ఎంపికయ్యారు. 'గ్రావిటీ' చిత్రం సాంకేతికంగా ఏడు విభాగాల్లో పురస్కారాలు సాధించింది.

**4**

○ 2014 జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుగుతుందని భారత హోంశాఖ ప్రకటించింది.

**6**

○ ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా బి.ఎల్ జోషి ప్రమాణస్వీకారం చేశారు.

**7**

○ 'ఆరెంజ్ ప్రైజ్'గా గతంలో పేరొందిన బెయిలీస్ బహుమతి ప్రదానం కోసం ఎంపిక చేసిన 20 మంది అర్హులైన రచయిత్రుల జాబితాలో భారత సంతతికి చెందిన ఝుంపా లాహిరి(ద లో ల్యాండ్), పాకిస్తానీ రచయిత్రి ఫాతిమ భుట్టో (ద షాడో ఆఫ్ ది క్రిసెంట్ మూన్) నవలలకు స్థానం లభించింది. ఏటా కాల్పనిక సాహిత్యంలో అత్యుత్తమ నవలకు బ్రిటన్ ఈ అవార్డు అంది స్తోంది.

○ అమెరికాలో సాంకేతిక విజ్ఞాన సేవలకు ప్రసిద్ధి పొందిన సాఫైన్షియల్ సంస్థను కొనుగోలు చేస్తున్నట్లు ఇన్ఫోటెక్ ఎంటర్‌ప్రైజెస్ ప్రకటించింది.

**11**

○ కేరళ గవర్నర్‌గా షీలాదీక్షిత్(ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి) ప్రమాణ స్వీకారం చేశారు.



అంజలీదేవి

**12**

○ అసాధారణ రీతిలో క్షమాభిక్ష దరఖాస్తుల పరిశీలన ఆలస్యమైతే మరణశిక్ష తగ్గించాలని ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలని కేంద్రం పెట్టుకొన్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది.

**14**

○ రామకృష్ణ మఠం ఉపాధ్యక్షుడు స్వామీ గీతానంద్‌జీ అనారోగ్యంతో మరణించారు.

**16**

○ ప్రముఖ గుజరాతీ దర్శకుడు గ్యాన్ కొరియాకు గొల్లపూడి శ్రీనివాస్ 17వ జాతీయ పురస్కారాన్ని అందజేస్తున్నట్లు దర్శకుడు గౌతమ్ మీనన్ ప్రకటించారు.

**20**

○ ప్రముఖ పాత్రికేయుడు రచయిత కుష్వంత్ సింగ్ అనారోగ్యంతో మరణించారు. ఈయన సన్‌సెట్ క్లబ్, కుష్వంత్‌నామా: ద లైసెన్స్ ఆఫ్ మై లైఫ్, ట్రైన్ టు పాకిస్తాన్, ఢిల్లీ ఎ నావెల్, ద కంపెనీ అండ్ ఉమెన్ నవలలు రచించారు. తన స్వీయ కథను ట్రూత్ లవ్ అండ్ ఎ లిటిల్ మ్యాలిస్ పేరుతో రాశారు. పలు జాతీయ పత్రికల్లో సంపాదకుడిగా వ్యవహరించారు. ఆపరేషన్ బ్లూస్టార్ పేరుతో స్వర్ణదేవాలయాన్ని సైన్యం స్వాధీనం చేసుకోవడాన్ని ఈయన తీవ్రంగా వ్యతిరేకించడమే కాకుండా 1974లో తనకు ప్రభుత్వం ఇచ్చిన పద్మభూషణ్ పురస్కారాన్ని తిరిగి ఇచ్చేశారు. అయితే 2007లో ప్రభుత్వం ఈయనకు పద్మవిభూషణ్ ఇచ్చి సత్కరించింది.

○ కర్నూలు జిల్లా మంత్రాలయంలోని రాఘవేంద్ర ఆలయం 23వ పీఠాధిపతి సుయతీంద్ర తీర్థులు అనారోగ్యంతో మరణించారు.

**21**

○ క్వాంటం ఫీల్డ్‌కు సంబంధించి జరిపిన పరిశోధనలకుగాను ప్రముఖ భౌతికశాస్త్రవేత్త రాజేశ్ గోపకుమార్‌కు ఈ ఏడాది జిడి బిర్లా పురస్కారం లభించింది.

**23**

○ జీఎమ్ఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు అసోచామ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ఈ సంస్థ శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్వహిస్తోంది.



రఫెల్ నాదల్

**24**

○ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందడానికి ఆధార్ తప్పనిసరి చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని సుప్రీంకోర్టు, కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించింది.

○ బొకారో జెపి సిమెంట్‌లో తనకున్న 74శాతం వాటాను రూ.600 కోట్లకు దాల్మియ సిమెంట్‌కు విక్రయించడానికి జై ప్రకాశ్ అసోసియేట్స్ బోర్డు ఆమోదం తెలిపింది. కాగా మిగిలిన 26శాతం వాటా సెయిల్‌కు ఉంది.

○ గ్రేటర్ హైదరాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులకు ఐపాడ్‌లు, మీడియా ప్రతినిధులకు టాబ్లెట్లు ఇవ్వాలని స్థాయిసంఘం నిర్ణయించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన ప్రజాహిత వాజ్యం పై రాష్ట్ర హైకోర్టు విచారణ జరిపింది. పారిశుద్ధ్య పనుల కింద చెత్త తొలగించడానికి నిధులు లేవంటూ ఐపాడ్‌ల పంపకానికి ఎలా నిర్ణయించారో వివరించాలని ధర్మాసనం జిహెచ్ఎంసిని ఆదేశించింది.

○ మార్చి 8న 226మంది ప్రయాణీకులు, 13మంది సిబ్బందితో కౌలాలంపూర్ నుంచి బీజింగ్‌కు బయలుదేరిన 'ఎంహెచ్ 370' విమానం దక్షిణ హిందూ మహా సముద్రంలో కూలిపోయినట్లు ఉపగ్రహ సమాచారం ఆధారంగా నిర్ధారించామని మలేషియా ప్రధానమంత్రి నజీబ్ రజాక్ ప్రకటించారు.

○ టి 20 ప్రపంచకప్ గ్రూప్ బి తొలి మ్యాచ్ మహిళల విభాగంలో భారత్‌పై శ్రీలంక 22 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**25**

○ సుప్రీంకోర్టు రిజిస్ట్రార్‌గా వేదాంతం సీతారామ అవధాని (ప్రస్తుత రాష్ట్ర జుడీషియల్ అకాడమీ సంచాలకులు) నియమితులయ్యారు.

○ ప్రముఖ బాలీవుడ్ నటి నందా, ముంబయిలో గుండెపోటుతో మరణించారు. ఈమె సుమారు 71 సినిమాల్లో నటించారు. నాయికగా, సహాయ నటిగా పలువురి మన్ననలు అందుకొన్నారు. 'తుఫాన్ ఔర్ దియా', 'బాబి', 'కాలా బజార్', 'ధూల్ కా ఫూల్', 'ఛోటి బహెన్', 'జబ్ జబ్ ఫూల్ ఖిలే', 'ది ట్రైన్', 'జోరూ కా గులామ్' చిత్రాల్లో ఆమె నటనకు విమర్శకుల ప్రశంసలు లభించాయి.



కుష్వంత్ సింగ్

**26**

○ విదేశాల్లో ఉన్న నల్లధనం కేసులపై విచారణ జరిపేందుకుగాను ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేస్తున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. సిట్ ఏర్పాటు వద్దంటూ కేంద్రప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని ధర్మాసనం కొట్టివేసింది.

○ జాతీయ సీనియర్ పురుషుల హాకీజట్టు కోచ్‌గా జూడ్ ఫెలిక్స్ నియమితులయ్యారు.

○ ప్రముఖ ఫార్ములా వన్ డ్రైవర్ సెబాస్టియన్ వెటెల్, ప్రముఖ స్విమ్మర్ మిస్సీ ఫ్రాంక్లిన్‌లకు ఉత్తమ క్రీడాకారుల విభాగంలో లారెస్ క్రీడా పురస్కారాలు లభించాయి. స్పెయిన్‌కు చెందిన ప్రముఖ టెన్నిస్ వీరుడు రఫెల్ నాదల్‌కు 'అత్యుత్తమ పునరాగమనం' పురస్కారం లభించింది.

## ఏప్రిల్

**21**

○ ప్రభుత్వ ఖనిజ సంస్థ ఎన్ఎండిసి లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా నరేంద్ర కొఠారి(సెయిల్ బర్న్‌పూర్ ఇస్కో స్టీల్‌ప్లాంట్ సిఇఒ)నియమితులయ్యారు.

○ అత్యంత ప్రజాదరణ పొందిన సన్న వరి వంగడం సాంబమసూరి(బిపిటి - 5204) ను సృష్టించిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.వి.రెడ్డి బెంగళూరులో మరణించారు.

**24**

○ కర్నూలు, ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు శోభానాగిరెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈమె వైకాపా ఆళ్లగడ్డ అభ్యర్థి.

○ అవినీతి, అక్రమాలను వెలికితీసే నిమిత్తం ఎరవేసి ఆ వ్యవహారాన్ని రహస్యంగా కెమేరాలో చిత్రీకరించడం (స్టింగ్ ఆపరేషన్/శూలశోధన) చట్టసమ్మతం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

○ కేరళ అనంతపద్మనాభస్వామి ఆలయ సంపదను మాజీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ వినోద్ రాయ్ ఆధ్వర్యంలో తనిఖీ(ఆడిటింగ్) చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది.

**25**

○ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్ రాధాకృష్ణన్ పదవీ కాలాన్ని మరో నాలుగు నెలలు పొడిగించారు. ఈయన పదవీకాలాన్ని పెంచడం ఇది రెండోసారి. రెండేళ్లక్రితం పెంచిన గడువు ఈ ఏడాది ఆగస్టుతో ముగియనుంది.

**26**

○ కజకిస్తాన్‌లోని ఆస్తానాలో జరుగుతున్న ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ మూడు కాంస్య పతకాలు సాధించింది.

**27**

○ 15వ ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ అవార్డ్స్ (ఐఫా) వేడుక అమెరికాలో వైభవోపేతంగా జరిగింది. సాంకేతికంగా ఎన్నో అవార్డ్స్ అందుకొన్న 'భాగ్ మిల్కా భాగ్' చిత్రానికి ఉత్తమ నటుడు, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ చిత్రం విభాగాలతో కలిపి అయిదు పురస్కారాలు లభించాయి. ఉత్తమ నటుడిగా ఫర్హాన్ అక్తర్, ఉత్తమ నటిగా దీపిక పదుకొణె(చెన్నై ఎక్స్‌ప్రెస్), ఉత్తమ విలన్‌గా రిషి కపూర్(డి డే), ఉత్తమ తొలిచిత్ర కథానాయకుడిగా ధనుష్ (రాన్ జానా), ఉత్తమ దర్శకుడిగా రాకేశ్ ఓం ప్రకాష్ మెహ్రా అవార్డు అందుకొన్నారు. సీనియర్ బాలీవుడ్ నటుడు శతృఘ్న సిన్హాకు జీవిత సాఫల్య పురస్కారం లభించింది.

○ కొన్ని శతాబ్దాలుగా ట్రావెన్‌కోర్ రాజ కుటుంబీకుల అధీనంలో ఉన్న పద్మనాభస్వామి ఆలయ నిర్వహణ నిమిత్తం ఏర్పడిన కార్యనిర్వాహక కమిటి ఛైర్‌పర్సన్‌గా తిరువనంతపురం జిల్లా అదనపు సెషన్స్ న్యాయమూర్తి జస్టిస్ కెపి.ఇందిర బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది.

○ భారత గగనతలాన్ని శత్రు క్షిపణులనుంచి రక్షించేందుకుగాను రూపొందించిన పృథ్వీ డిఫెన్స్ వెహికిల్ అస్త్రాన్ని ఒడిశా, బాలాసోర్‌కు వంద కి.మీల దూరంలో ఉన్న వీలర్ ఐలాండ్ వద్ద విజయవంతంగా పరీక్షించారు.

**28**

○ ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీని రద్దు పరచి రాష్ట్రపతి పాలన కొనసాగించాలన్న కేంద్ర మంత్రివర్గ నిర్ణయాన్ని భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆమోదించారు.

○ భారత అల్‌ఫాన్సో మామిడిపండ్లతోబాటు వంకాయ, కాకరకాయ, పొట్లకాయ, చేమదుంపల దిగుమతిని మే 1నుంచి తాత్కాలికంగా నిషేధిస్తున్నట్లు యురోపియన్ యూనియన్(ఇయు) ప్రకటించింది. ఈ నిషేధం 2015 డిసెంబరు వరకు కొనసాగనుంది.

○ సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల బంధువులు, సన్నిహితులు ఆయా కోర్టుల్లో ప్రాక్టీస్ చేయకుండా నిషేధించడం కుదరదని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

**29**

○ అత్యాచార కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని, మహిళ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్/ మహిళ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ మాత్రమే నమోదు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

○ నార్వేలో భారత రాయబారిగా నార్మన్ అనిల్ కుమార్ బ్రౌన్(భారత వైమానికదళ మాజీ అధిపతి) నియమితులయ్యారు

○ ఐటి అండ్ ఐటిఇఎస్ ఇండస్ట్రీ అసోసియేషన్ ఆఫ్ ఏపి నూతన అధ్యక్షుడిగా రమేశ్ లోగనాథన్ నియమితులయ్యారు.

○ నోకియా సంస్థ నూతన ప్రెసిడెంట్, సిఇఒగా భారత్‌కు చెందిన రాజీవ్ సూరి నియమితులయ్యారు.

**30**

○ ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఆలపాటి అప్పారావు మరణించారు.

## మే

**1**

○ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం పోలవరం ప్రాజెక్ట్ అథారిటీని ఏర్పాటు చేయడానికి కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. గవర్నింగ్ బాడీ పర్యవేక్షణలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈ ప్రత్యేక అథారిటీకి నేతృత్వం వహిస్తారు. ఇది బహుళార్థసాధక ప్రాజెక్టు. సాగునీరు, విద్యుదుత్పత్తి, విశాఖపట్నానికి చెందిన ప్రాంతాలకే కాకుండా కృష్ణా పరివాహక ప్రాంతాలకు తాగునీరు అందించడం దీని ముఖ్యోద్దేశం. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం సెక్షన్ 90(1) ప్రకారం పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించినందున నిర్మాణం అజమాయిషీ మొత్తం కేంద్రం అధీనంలో జరుగుతుంది. ఇందుకోసం వచ్చే నిధులను వెచ్చించే నిమిత్తం 'పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ ఫండ్ ' పేర ఖాతా ఏర్పాటు చేస్తారు. ఈ ప్రాజెక్టు ప్రధాన కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటుచేయనున్నారు.

○ నల్లధనం కేసుల దర్యాప్తు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) సుప్రీంకోర్టు పునర్వ్యవస్థీకరించింది. మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎం.బి.షాను సిట్ ఛైర్మన్‌గా, జస్టిస్ అరిజిత్ పసాయత్‌ను వైస్ ఛైర్మన్‌గా నియ మించింది.

PDF COMPILED BY INFOTHIRST

# రౌండప్ - 2014

○ తిరునల్వేలి వద్దనున్న వానమామలై మఠాధిపతి కళ్యాణ రామానుజ జియ్యర్ మరణించారు. దీనితో నూతన మఠాధిపతిగా తండు నారాయణన్ నియమితులయ్యారు. ఈ మఠానికి 600 ఏళ్ల చరిత్ర ఉంది.



నవీన్ పట్నాయక్

2

○ సిఆర్‌పిఎఫ్ కోబ్రా బెటాలియన్ కానిస్టేబుల్ భృగు నందన్ చౌదరికి మరణానంతరం కీర్తి చక్ర పురస్కారం లభించింది. సిఆర్‌పిఎఫ్‌లో ఈ పురస్కారం అందుకొన్న ప్రథమ వ్యక్తి ఈయనే. అస్సాం పోలీస్ ఇన్‌స్పెక్టర్ లోహిత్ సోనోవాల్, గూర్ఖా రైఫిల్స్ నాయక్ సుబేదార్ భూపాల్‌సింగ్ మగర్‌లకు కూడా కీర్తి చక్ర లభించింది. వివిధ భద్రతా విభాగాలకు చెందిన పదిమందికి శౌర్యచక్ర పురస్కారాన్ని రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రదానం చేశారు.

○ కెయిర్న్ ఇండియా తాత్కాలిక సిఇఒ పి.ఇలాంగొ రాజీనామా చేశారు. దీనితో సంస్థకు ప్రస్తుతం ముఖ్య ఆర్థిక అధికారిగా ఉన్న సుధీర్‌మాథుర్ నూతన సిఇఒగా నియమితులయ్యారు.

3

○ డోపింగ్ టెస్ట్‌లో దొరికిన అమెరికా స్టార్ స్ప్రింటర్ టైసన్ గే పై అమెరికా డోపింగ్ నిరోధక సంఘం ఏడాదిపాటు నిషేధం విధించింది.

○ చుండూరు దళితుల మారణహోమం కేసులో 56 మంది నిందితులకు కింది కోర్టు విధించిన శిక్షను హైకోర్టు రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు చేసేందుకు నిర్ణయించింది.

4

○ బియాండ్ విజువల్ రేంజ్ సామర్థ్యమున్న అస్త్ర క్షిపణిని పశ్చిమ సెక్టార్‌లో సుఖోయ్ - 30 యుద్ధ విమానం నుంచి దిగ్విజయంగా పరీక్షించారు. గగనతలం నుంచి గగనతలం లక్ష్యాలను ఛేదించే నిమి త్తం భారత్ (డిఆర్‌డిఒ) తొలిసారిగా రూపొందించిన ఈ క్షిపణి ఎటువంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా మెరుగ్గా పనిచేస్తుంది. దీనిని తేలికపాటి యుద్ధ విమానం 'తేజస్'లో అమరుస్తారు.

5

○ టాటా గ్రూప్ గౌరవ చైర్మన్ రతన్ టాటాకు 'నైట్ గ్రాండ్ క్రాస్ ఆఫ్ ద ఆర్డర్ ఆఫ్ ద బ్రిటీష్ ఎంపైర్' (జిబిఇ) అవార్డు లభించింది. ఈ అవార్డు పొందిన తొలి భారతీయుడు ఈయనే కావడం విశేషం.

○ శాంతా బయోటెక్నిక్స్ వారి పెంటా వాలెంట్ టీకా మందు 'శాన్5' కు ప్రపంచ ఆరోగ్య సంస్థ 'ప్రీక్వాలిఫికేషన్' హోదా లభించింది. చిన్నారుల్లో వచ్చే డిప్తీరియా, టెటనస్, పెర్టుసిస్, హిబ్, హెపటైటిస్-బి వంటి వ్యాధుల నివారణకు దీనిని ఇంజక్షన్ రూపంలో మూడు డోసుల్లో ఇస్తారు. యునిసెఫ్ తరఫున జరిగే సేవ కార్యక్రమాలు సహా సుమారు 50 అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఈ టీకా మందును అందించే అవకాశం శాంతా బయోటెక్నిక్స్ సంస్థకు లభించింది.

7

○ ప్రపంచంలోనే అత్యధికంగా వాయు కాలుష్యం ఉన్న నగరం ఢిల్లీ అని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది.

○ సుమారు 120 ఏళ్ల కిందటి రాతి ఆనకట్ట ముళ్లపెరియార్‌కు ముప్పు ఉన్న కారణంగా జలమట్టాన్ని 136 అడుగులకు మించి పెంచరాదంటూ కేరళ ప్రభుత్వం చేసిన చట్టాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ప్రస్తుతం జలమట్టాన్ని 142 అడుగుల వరకు పెంచుకోవచ్చని, డ్యాంని ఇంకాస్త పటిష్టపరచి 152 అడుగుల వరకు పెంచడానికి తమిళనాడు రాష్ట్రానికి అనుమతి ఇచ్చింది.

8

○ సిబిఐ అదనపు సంచాలకురాలిగా అర్చన రామసుందరం(తమిళనాడు ఐపిఎస్ అధికారిణి) పదవీ బాధ్యతలు స్వీకరించారు. అయితే ఈ పదవిని చేపట్టేముందు అనుసరించాల్సిన కొన్ని నిబంధనలు పాటించని కారణంగా తమిళనాడు ప్రభుత్వం ఈమెను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. సిబిఐ డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్‌గా, సిబిఐ సంయుక్త సంచాలకురాలిగా ఈమె కీలకమైన బాధ్యతలు నిర్వర్తించారు.

○ టెక్సాస్, డల్లాస్ నగరంలో మహాత్ముని స్మారక స్థలికి శంకుస్థాపన జరిగింది.

9

○ కాంగ్రెస్ సీనియర్ నేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు నేదురుమల్లి జనార్ధనరెడ్డి మరణించారు. మర్రి చెన్నారెడ్డి, టి. అంజయ్య, భవనం వెంకట్రామ్, కోట్ల విజయ భాస్కరరెడ్డి మంత్రివర్గాల్లో విశేష సేవలందించారు.

○ పురుగుమందు అవశేషాలు అధికంగా ఉన్నాయంటూ భారతదేశ మిరపకాయల దిగుమతులపై సౌదీ అరేబియా వ్యవసాయశాఖ నిషేధం విధించింది.

○ డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, ఎయిర్ ఏషియాకు ఇచ్చిన ఫ్లయింగ్ లైసెన్స్ రద్దువేసేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది.

13

○ డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ నూతన చైర్మన్‌గా సతీష్ రెడ్డి(సంస్థ ప్రస్తుత వైస్ చైర్మన్, సిఇఒ) నియమితులయ్యారు. కాగా సంస్థ వైస్ చైర్మన్, ఎండి, సిఇఒగా జీవి. ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు.

14

○ సైనిక దళాల తదుపరి ప్రధానాధికారిగా లెఫ్టినెంట్ జనరల్ దల్బీర్‌సింగ్ సుహాగ్‌ను ప్రభుత్వం నియమించింది.

15

○ ప్రముఖ రచయిత్రి, సామాజికవేత్త మల్లాది సుబ్బమ్మ మరణించారు. భారత కమ్యూనిస్టు సంఘం కేంద్ర సమితి సభ్యురాలిగా సేవలందించారు.



మల్లాది సుబ్బమ్మ

6

○ భారత లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ విజయం సాధించింది. శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ, తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర సమితి గెలుపొందాయి.

17

○ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ పిఎ చౌదరి అనారోగ్యంతో మరణించారు. మద్రాసు, హైదరాబాద్ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. మద్రాసు విశ్వవిద్యాలయం ప్రచురించిన 'ఇండియన్ ఇయర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎఫైర్స్' పుస్తకంలోని సుప్రీం కోర్టు ఇచ్చిన పలు తీర్పులపై ఈయన చేసిన విమర్శనాత్మక సమీక్ష ప్రాచుర్యం పొందింది. ఎమర్జెన్సీ సమయంలో ప్రధాని ఇందిరాగాంధీకి న్యాయవాదిగా వ్యవహరించారు. హుస్సేన్‌సాగర్‌లో బుద్ధుని విగ్రహం మునిగినపుడు విచారణ కమిషన్ చైర్మన్‌గా పనిచేశారు.

20

○ బీహార్ ముఖ్యమంత్రిగా జీతన్ రాం మాంఝీ ప్రమాణ స్వీకారం చేశారు.

○ భారత బాక్సింగ్‌పై నిషేధాన్ని తొలగిస్తున్నట్లు అంతర్జాతీయ బాక్సింగ్ సంఘం ప్రకటించింది.

21

○ గంగానది శుద్ధి కోసం భారత పరిపాలన సిబ్బంది కళాశాల(ఆస్కి), గంగా శుద్ధి జాతీయ మిషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొంది. ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం- మానవాభివృద్ధి, నీటి యాజమాన్యం, మురుగునీటి రీసైక్లింగ్, పారిశుద్ధ్యం, ప్రభుత్వ-ప్రయివేటు భాగస్వామ్యం, పర్యావరణ కాలుష్యం, గంగానది శుద్ధిపై జాగృతం, పర్యావరణ సమస్య వంటి అంశాలపై అస్కి సహకరిస్తుంది.

○ ప్రముఖ హార్మోనియం విద్వాంసులు ఎల్లాప్రగడ రామచంద్రరావు మరణించారు.

○ ఒడిశా ముఖ్యమంత్రిగా నవీన్ పట్నాయక్ (బిజూ జనతాదళ్ అధ్యక్షుడు) వరసగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేశారు.

○ కోల్‌కతాలోని అమెరికన్ సెంటర్‌పై జరిగిన దాడి కేసులో నిందితులకు హైకోర్టు విధించిన మరణశిక్షను సుప్రీంకోర్టు తగ్గించింది. నిందితుల్లో ఒకరైన అఫ్తాబ్‌కు జీవితాంతం జైలుశిక్ష, మరొకరు నజీర్‌కు 30 ఏళ్ల జైలు శిక్ష విధించింది.

22

○ గుజరాత్ తొలి మహిళ ముఖ్యమంత్రిగా ఆనందిబెన్ పటేల్ ప్రమాణస్వీకారం చేశారు.

○ భారత కేంద్ర ముఖ్య సమాచార కమిషనర్ (సిఐసి)గా రాజీవ్ మాథుర్ (కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ అధిపతి) నియమితులయ్యారు.

23

○ థాయ్‌లాండ్‌లో తిరుగుబాటుతో అధికారాన్ని హస్తగతం చేసుకొన్న సైన్యం, మాజీ ప్రధాని ఇంగ్లిక్ షినవత్ర, ఆమె కుటుంబ సభ్యులను గుర్తుతెలియని ప్రదేశంలో నిర్బంధించింది.

○ భూ పరిరక్షణ నిమిత్తం, అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా) 'సెల్ఫీ చిత్రాన్ని' విడుదల చేసింది. ఇందులో 113 దేశాలకు చెందిన 36 వేలమంది పాల్గొన్నారు. ఇది 3.2 గిగా పిక్సల్ చిత్రం. దీన్ని జూమ్ చేసి అందులోని ఫొటోలను చూడవచ్చు.

○ భారత టెస్ట్ క్రికెటర్ మాధవ్ మంత్రి మరణించారు. ఈయన వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్‌గా రాణించారు. భారత్ తరఫున నాలుగు టెస్ట్‌మ్యాచ్‌లు ఆడారు.

25

○ టర్కీ రాజధాని ఇస్తాంబుల్ దగ్గర ఎనికపి ప్రాంతంలోని పురాతన ఓడలో సుమారు 1200 ఏళ్లనాటి కంప్యూటర్ తరహా వస్తువును గుర్తించారు. దీన్ని చెక్కతో రూపొందించారని పురాతత్వ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

○ ఫ్రాన్స్‌లో జరిగిన 67వ కేన్స్ పురస్కారోత్సవంలో ఉత్తమ చిత్రంగా 'వింటర్ స్లీప్' టర్కిష్ చిత్రం ఎంపిక యింది. 'ది వండర్స్' ఇటాలియన్ చిత్రానికి ది గ్రాండ్ ప్రిక్స్ పురస్కారం లభించింది. ఉత్తమ నటిగా జులియన్నే మూర్(మాప్స్ టు ది స్టార్స్ చిత్రం), ఉత్తమ నటుడిగా తిమోతీ స్పాల్(మిస్టర్ టర్నర్), ఉత్తమ దర్శకుడిగా బెన్నెట్ మిల్లర్(ఫాక్స్ కేచర్) ఎంపికయ్యారు.

○ వివిధ దేశాల్లో శాంతి పరిరక్షణ విధులు నిర్వర్తిస్తూ మృతి చెందిన 106 మందికి ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ ప్రతిష్ఠాత్మక డాగ్ హామర్షల్డ్ అవార్డు ప్రకటించింది. వీరిలో 8 మంది భారతీయులు ఉన్నారు. ఐక్య రాజ్య సమితి సెక్రటరీ జనరల్ బాన్ కీ మూన్ ఈ అవార్డు అందిస్తారు.

○ గురుకుల విద్యా సంస్థ విద్యార్థులు మాలావత్ పూర్ణ, సాధనపల్లి ఆనంద్ కుమార్ ప్రపంచంలో ఎత్తయిన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి శిఖరాగ్రంపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. 13 ఏళ్ల 11 నెలల వయసున్న పూర్ణ ఎవరెస్ట్ అధిరోహించిన పిన్న వయస్కురాలిగా రికార్డు సృష్టించింది.

26

○ భారతదేశ 15వ ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ ప్రమాణ స్వీకారం చేశారు.

28

○ భారత నూతన అటార్నీ జనరల్‌గా సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ఎంపికయ్యారు.

○ ఇన్ఫోసిస్ బోర్డు సభ్యుడు, ప్రెసిడెంటు బిజి శ్రీనివాస్ రాజీనామా చేశారు.



సుమిత్ర మహాజన్

31

○ నౌకాదళ వైఎస్ చీఫ్‌గా వైస్ అడ్మిరల్ సునీల్‌లాంబా(జాతీయ రక్షణ కళాశాల కమాండంట్) నియమితులయ్యారు.

## జూన్

1

○ బ్రిటన్‌కు చెందిన ప్రవాస భారతీయుడు సునీల్ చోప్రా, 'లండన్ బరో ఆఫ్ సౌత్‌వార్క్' మేయర్‌గా నియమితులయ్యారు.

○ తెలంగాణ రాష్ట్ర తొలి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రాజీవ్ శర్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఎస్‌గా ఐవైఆర్ కృష్ణారావు నియమితులయ్యారు.

2

○ సుమారు అరవై ఏళ్ల పోరాటం ఫలించి 29వ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది.

○ తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా నరసింహన్, తొలి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఉప ముఖ్య మంత్రులుగా మొహమూద్ అలీ, టి. రాజయ్య నియమితులయ్యారు. అలాగే నూతన తెలంగాణ ప్రభుత్వానికి సలహాదారులుగా మాజీ ఐఎఎస్‌లు బి.వి. పాపారావు, ఎ.కె.గోయల్, రమణాచారి, రామలక్ష్మణ్ తోబాటు జి.ఆర్ రెడ్డి(మాజీ ఇండియన్ ఎకనమిక్ సర్వీసు అధికారి), ఆర్. విద్యాసాగర్‌రావు(నీటిపారుదల రంగ నిపుణుడు) నియమితులయ్యారు.

○ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఆర్.కె. మల్హోత్రా (ఐఒసి డైరెక్టర్) అదనపు బాధ్యతలు స్వీకరించారు.

○ ప్రముఖ భారత బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ కి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ ' అవార్డు లభించింది.

3

○ భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి గోపీనాథ్ ముండే ఢిల్లీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈయన 1995-99 వరకు మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా పనిచేశారు.

4

○ తెలంగాణ విద్యుదుత్పత్తి సంస్థ(టిజెన్‌కొ) ఛైర్మన్, ఎండిగా డి.ప్రభాకరరావు (ఎపి జెన్‌కొ మాజీ ఫైనాన్స్ డైరెక్టర్, జెఎండి) నియమితులయ్యారు.

5

○ సిరియా ఎన్నికల్లో దేశాధ్యక్షుడు బషర్ అల్ అస్సద్ విజయం సాధించారు. దీనితో ఈయన మరో ఏడేళ్ల పాటు పరిపాలన కొనసాగిస్తారు.

○ మైక్రోమాక్స్ ఛైర్మన్‌గా ఎయిర్‌టెల్ మాజీ సిఇఒ సంజయ్ కపూర్ నియమితులయ్యారు.

6

○ భారత్ పదహారో లోక్‌సభ స్పీకర్‌గా సుమిత్ర మహాజన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

○ తెలంగాణ రాష్ట్ర జైళ్లశాఖ మొదటి డిజిగా వినయ్‌కుమార్ సింగ్ బాధ్యతలు స్వీకరించారు.

○ కేన్సర్ వైద్య నిపుణుడు, బసవతారకం కేన్సర్ ఆసుపత్రి ట్రస్టు బోర్డు సభ్యుడు నోరి దత్తాత్రేయకు అమెరికన్ 'ఎల్లిస్ ఐలాండ్ మెడల్ ఆఫ్ హ[illegible] పురస్కారం లభించింది.

8

○ ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేశారు.

○ విద్యుత్ సమస్యలను అధిగమించేందుకుగాను రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్, 25 మెగావాట్ల విద్యుత్తు కొనుగోలుకై పిటిసి ఇండియాతో ఒప్పందం కుదుర్చుకొంది.

○ ఈజిప్టు నూతన అధ్యక్షుడిగా అబ్దెల్ ఫత్తా ఎల్‌సిసి (మాజీ సైన్యాధిపతి) ప్రమాణ స్వీకారం చేశారు.

○ ఐపిఎల్ బెట్టింగ్, స్పాట్ ఫిక్సింగ్‌పై విచారణ నిమిత్తం సుప్రీంకోర్టు నియమించిన ముద్గల్ కమిటీలో క్రికెట్ వ్యవహారాల నిపుణుడిగా భారత మాజీ కెప్టెన్ గంగూలీకి స్థానం లభించింది.

○ ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్, పురుషుల సింగిల్స్ ఫైనల్లో స్పెయిన్‌కు చెందిన రఫెల్ నాదల్, సెర్బియాకు చెందిన నొవాక్ జకోవిచ్‌పై విజయం సాధించి 14వ గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను సొంతం చేసుకొన్నాడు.

10

○ తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్‌గా సిరికొండ మధుసూధనాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

○ కనిష్ఠ ప్రభుత్వం- గరిష్ఠ పాలన అంటూ నూతన సంస్కరణలు ప్రారంభించిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి నాలుగు కేబినెట్ కమిటీలను రద్దు చేశారు. అవి ప్రకృతి విపత్తుల నిర్వహణ వ్యవహారాలు, ధరల వ్యవహారాలు, ప్రపంచ వాణిజ్య సంస్థ వ్యవహారాలు, విశిష్ట ప్రాధికార గుర్తింపు సంస్థకు సంబంధించిన కమిటీలు. ఇప్పటికే 21 మంత్రివర్గ బృందాలు(జిఒఎం), 9 సాధికార మంత్రివర్గ బృందాలను (ఇజిఒఎం) రద్దు చేశారు.

PDF COMPILED BY INFOTHIRST

# రౌండప్ - 2014

## 4



అమిత్‌షా

- అగస్టా వెస్ట్‌ల్యాండ్ వీవీఐపి హెలికాప్టర్ల కొనుగోలు కుంభకోణంలో వైమానిక దళ మాజీ చీఫ్ ఎస్పీ త్యాగి, ఐరోపాకు చెందిన కార్లో గెరోసా, క్రిస్టియన్ మైఖేల్, గిడో హష్కేలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కేసు నమోదు చేసింది. అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని అనుసరించి ఈ కేసు నమోదయింది. హెలికాప్టర్ కొనుగోళ్ల వ్యవహారంలో అగస్టా కంపెనీ రూ.860కోట్ల ముడుపులు చెల్లించిందన్న ఆరోపణలపై సిబిఐ విచారణ జరుపుతోంది.

## 5

- వింబుల్డన్ మహిళల సింగిల్స్ ట్రోఫీని చెక్ రిపబ్లిక్‌కు చెందిన పెట్రా క్వీటోవా దక్కించుకుంది. వింబుల్డన్ ట్రోఫీ చేజిక్కించుకోవడం క్వీటోవాకు ఇది రెండోసారి.
- ఆర్గానిక్ చక్కెర ఎగుమతులపై ఇప్పటివరకు ఉన్న 10,000 టన్నుల పరిమితిని కేంద్రం ఎత్తివేసింది.
- ప్రపంచకప్‌లో గోల్ కొట్టిన తొలి బ్రెజిల్ కెప్టెన్‌గా తియాగొ సిల్వ రికార్డు సృష్టించారు.
- ఇటలీకి చెందిన సారా ఎరాని- రాబెర్టా విన్సీ జంటకు వింబుల్డన్ మహిళల డబుల్స్ టైటిల్ లభించింది.

## 6

- భారత ప్రధాని కార్యాలయంలో సమాచార అధికారిగా శరత్ చందర్(1999 ఐఎఎస్ బ్యాచ్) నియమితులయ్యారు.
- బాలికల సంరక్షణ నిమిత్తం గుజరాత్‌లో అమలుచేస్తున్న 'బేటీ బచావో అభియాన్' పథకాన్ని భారతదేశమంతటా విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది
- సెర్బియాకు చెందిన నొవాక్ జకోవిచ్ పురుషుల వింబుల్డన్ టైటిల్‌ను రెండోసారి సొంతం చేసుకొన్నాడు.

## 9

- భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడిగా అమిత్‌షా (అమిత్ అనిల్ చంద్ర షా) నియమితులయ్యారు. ఈయన 1997 నుంచి 2007 వరకు వరసగా నాలుగుసార్లు గుజరాత్‌లోని సర్కేజ్ నుంచి గెలుపొందారు. 2012లో నరేన్‌పురా నుంచి గెలుపొందారు. హోంశాఖ, న్యాయశాఖలతో సహా పది శాఖలకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.
- బ్రెజిల్‌లో జరుగుతున్న ప్రపంచ కప్ సెమీఫైనల్లో స్వదేశీ సాంబా జట్టు, జర్మనీ చేతిలో పరాజయం పొందింది.
- ప్రపంచకప్‌లో అత్యధిక గోల్స్ చేసిన క్రీడాకారుడిగా జర్మనీకి చెందిన మిరస్లావ్ క్లోజ్ (16గోల్స్) రికార్డు సృష్టించాడు. ఇప్పటివరకు ఈ రికార్డు బ్రెజిల్‌ఆటగాడు రొనాల్డో(15గోల్స్) పేరిట ఉంది.
- తెలంగాణ, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్, కేరళలో నాలుగు, ఆరు లైన్ల హైవేలను రూ.13,987 కోట్లతో 676 కి.మీల మేర విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- రైతు బంధు పథకం కింద ఇచ్చే పంట రుణాలను రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షలకు పెంచారు.

## 10

- ప్రముఖ నృత్య దర్శకురాలు, సీనియర్ నటి జొహ్రా సెహగల్ మరణించారు.
- ప్రముఖ మృదంగ విద్వాంసుడు ముళ్లపూడి శ్రీరామ్మూర్తి మరణించారు.
- ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ(ఇపిఎఫ్ఒ) వారి 'ఉద్యోగుల పింఛన్ పథకం-95' కింద కనీస పింఛన్‌ను రూ.వెయ్యిగా నిర్ణయించారు.
- ఖమ్మం జిల్లా పోలవరం ముంపు మండలాలను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలుపుతూ రూపొందించిన 'ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణచట్టం సవరణ బిల్లు'ను లోక్‌సభ ఆమోదించింది.
- ఆర్మీ వైస్ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ఫిలిప్ కంపోజ్(వెస్ట్రన్ ఆర్మీ కమాండర్) నియమితులయ్యారు. ఈయన యుగోస్లావియా, ఉత్తర ఇరాక్‌ల్లో శాంతి దళాలకు నాయకత్వం వహిస్తున్నారు.
- నాగాలాండ్ గవర్నర్ ఒక్కం బి.పురుషోత్తం పదవికి రాజీనామా చేశారు.
- గ్లాస్గోలో జరగనున్న కామన్వెల్త్‌గేమ్స్‌లో భారతదేశం నుంచి 14 రకాల క్రీడలకు సంబంధించి 224మంది అథ్లెట్లు పాల్గొంటున్నారు.

## 11

- ఎన్ఐఇఎస్‌బియుడిఎన్ఎయుకెఆర్ఐ.కామ్ అనే నూతన వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. పారిశ్రామిక వేత్తల, చిన్న వ్యాపారాల జాతీయ అభివృద్ధి సంస్థ రూపొందించిన ఈ వెబ్‌సైట్‌లో ఉచితంగా నమోదు చేసుకోవచ్చు.
- ఒకే అంశంపై పలుమార్లు సమాచారం కోరే సందర్భాల్లో సంబంధితుల అభ్యర్థనను తిరస్కరించవచ్చని కేంద్ర సమాచార కమిషన్ (సిఐసి) స్పష్టం చేసింది.

## 12

- శ్రీలంక ఆఫ్ స్పిన్నర్ సేననాయకేపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) నిషేధం విధించింది.
- జమ్ముకాశ్మీర్ ఉత్తరభాగాన కౌరి ప్రాంతంలో చీనాబ్‌నదిపై భారతదేశం ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే వంతెనను నిర్మిస్తోంది. ఇది ఈఫిల్ టవర్ కన్నా (ఫ్రాన్స్) 35మీటర్ల ఎత్తుంటుంది. ఈ వంతెన జమ్ము -బారాముల్లాలను కలుపుతూ వివిధ పర్వతాలను సంధానిస్తుంది. ఈ వంతెన ఎత్తు 359 మీ. ఉంటుందని భావిస్తున్నారు. ప్రపంచంలో ఎత్తయిన రైల్వేబ్రిడ్జిగా పేరొందిన చైనా-గుయ్‌జో ప్రావిన్స్‌లోని బెయ్ పాంజియాంగ్ నదిపై ఉన్న వంతెన ఎత్తు 275 మీ.
- పాకిస్థాన్‌లోని పెషావర్‌లో ఉన్న, ప్రముఖ బాలీవుడ్ నటుడు దిలీప్‌కుమార్ పూర్వీకుల ఇంటిని ప్రభుత్వం జాతీయ వారసత్వ సంపదగా ప్రకటించింది.

## 13

- పిల్లలు కనిపించడం లేదంటూ దేశవ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ జరపాలని గతంలో ఇచ్చిన తీర్పును ఎంతవరకు నిర్వర్తించారో తెలియజేయాలంటూ సుప్రీంకోర్టు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఈ వివరాలన్నింటినీ 'బచపన్ బచావో ఆందోళన్' స్వచ్ఛంద సంస్థకు కూడా అందజేయాలని తెలిపింది.



పెట్రా క్వీటోవా

- తెలంగాణ రాష్ట్రంలో వాహనాల రిజిస్ట్రేషన్‌కు టీజి (తెలంగాణ) బదులు టిఎస్(తెలంగాణ స్టేట్) సిరీస్ కేటాయించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యాన్ని హైకోర్టు కొట్టివేసింది. కేంద్రం నిబంధనల ప్రకారమే ఈ అంశాన్ని నిర్ణయించిందని, దాన్ని తప్పు పట్టలేమని హైకోర్టు వివరించింది.
- 2014 ఫుట్‌బాల్ ప్రపంచ కప్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో అర్జెంటీనాను ఓడించి జర్మనీ విజేతగా నిలిచింది.
- ట్రాయ్ మాజీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రాను ప్రధాన మంత్రి ముఖ్య కార్యదర్శిగా నియమించేందుకు ఉద్దేశించిన 'ట్రాయ్ సవరణ బిల్లు'ను లోక్‌సభ ఆమోదించింది.
- అంతర్జాతీయ మెట్ట పంటల, ఉష్ణ మండల వ్యవసాయ పరిశోధన సంస్థ(ఇక్రిశాట్) రాయబారులుగా ఎంఎస్ స్వామినాథన్(హరిత విప్లవకారుడు), సైనా నెహ్వాల్(బాడ్మింటన్ క్రీడాకారిణి) నియమితులయ్యారు
- ఢిల్లీ 'నిర్భయ' కేసులో ఇద్దరు నిందితులు వినయ్‌శర్మ, అక్షయ్ ఠాకూర్‌లకు మరణశిక్ష అమలును నిలిపివేస్తున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది.
- జమ్ము కాశ్మీర్‌లో సైనిక దళాల ప్రత్యేక అధికారాల చట్టం(ఆఫ్‌స్పా)లో ఎటువంటి మార్పులు చేయడంలేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

## 14

- పోలవరం ముంపు ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపేందుకు ఉద్దేశించిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ చట్టాన్ని రాజ్యసభ ఆమోదించింది.
- ఉత్తరప్రదేశ్‌కు రామ్‌నాయక్, గుజరాత్‌కు ఓమ్ ప్రకాశ్ కోహ్లి, పశ్చిమ బెంగాల్‌కు కేసరినాథ్ త్రిపాఠి, ఛత్తీస్‌గఢ్‌కు బలరాందాస్ టాండన్, నాగాలాండ్‌కు పద్మనాభ ఆచార్య నూతన గవర్నర్లుగా నియమితులయ్యారు. వీరందరూ భారతీయ జనతా పార్టీ సీనియర్ నేతలు.

## 15

- బ్రెజిల్‌లోని ఫోర్టాలెజాలో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో కొత్త అభివృద్ధి బ్యాంకు ఏర్పాటు నిమిత్తం భారతదేశం చేసిన ప్రతిపాదనకు ఆమోదం లభించింది. వంద బిలియన్ డాలర్ల ప్రారంభ పెట్టుబడితో బ్యాంకును ఏర్పాటు చేయాలని, సభ్య దేశాలన్నింటికీ సమాన వాటా ఉండాలనీ, కంటింజెన్సీ రిజర్వు ఏర్పాటు చేయాలనీ సదస్సు నిర్ణయించింది. ఈ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని షాంఘైలో ఏర్పాటు చేస్తారు. బ్యాంకు అధ్యక్ష పదవి భారత్‌కు దక్కగా బోర్డ్ ఆఫ్ గవర్నర్ల తొలి అధ్యక్ష పదవి రష్యాకు లభించింది.
- బంగారు ఆభరణాలను వాయిదాల్లో కొనుగోలుచేసేందుకుగాను పలు రీటైల్ కంపెనీలు నిర్వహిస్తున్న వివిధ పథకాలను ఇకపై నిర్వహించరాదంటూ కేంద్రం ఆదేశించింది. ప్రస్తుతం అమల్లోకి వచ్చిన నూతన కంపెనీల చట్టం ప్రకారం ఈ పథకాలను పబ్లిక్ డిపాజిట్లుగా పరిగణిస్తారనీ, ప్రజా ప్రయోజనాల పరిరక్షణ నిమిత్తం వీటిని నిషేధిస్తున్నట్లు వివరించింది.
- ప్రభుత్వ కార్యాలయ సంబంధిత పనుల్లో అఫిడవిట్ దాఖలు చేయాల్సిన అవసరం లేకుండా స్వీయ ధ్రువీకరణను ఆమోదించాల్సిందిగా కేంద్రం అన్ని రాష్ట్రాలకు మెమొరాండం జారీచేసింది.
- శక్తిమిల్ వద్ద ఫొటో జర్నలిస్ట్, టెలిఫోన్ ఆపరేటర్ అత్యాచారానికి సంబంధించిన రెండు కేసుల్లో అరెస్టయిన ఇద్దరు బాల నేరస్థులను జువెనైల్ జస్టిస్ బోర్డు దోషులుగా నిర్ధారించింది. వీరిని సత్ప్రవర్తన నిమిత్తం నాసిక్‌లోని బోర్‌స్టల్ పాఠశాలకు పంపింది.
- కారుణ్య మరణాన్ని చట్టబద్ధం చేయాలన్న విజ్ఞప్తిని కేంద్రం సుప్రీంకోర్టులో వ్యతిరేకించింది. ఈ అంశాన్ని పార్లమెంటుకు వదిలేయాలని కోరింది. ఆ ఆలోచననలా కమిషన్ కూడా వ్యతిరేకించింది.

## 16

- మెదక్ జిల్లాకు చెందిన ప్రముఖ శిల్పి బాలరత్నం మరణించారు. ఈయన అంతర్జాతీయ చిత్రకారుడు డా. కాపు. రాజయ్య శిష్యుడు. ఈయనకు 2003లో అఖిల భారత లలిత కళల కళాకృతుల సంస్థ జాతీయ స్థాయి పురస్కారం లభించింది.
- టీమిండియా మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్, లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ అకాడమీలో 47వ సభ్యునిగా ఎన్నికయ్యాడు.

## 17

- ఆమ్‌స్టర్ డ్యాం నుంచి కౌలాలంపూర్ వెళుతున్న మలేషియా ఎయిర్‌లైన్స్ - బోయింగ్ 777 విమానాన్ని ఉగ్ర వాదులు క్షిపణిదాడితో పేల్చివేశారు. తూర్పు ఉక్రెయిన్ ప్రాంతంలో జరిగిన ఈ సంఘటనలో 295మంది మరణించారు.
- ప్రముఖ సంగీత విద్వాంసుడు దర్భముళ్ల శేషగిరిరావు మరణించారు. ఈయన సంగీతంలో ప్రసిద్ధి పొందిన శ్రీపాద పినాకపాణి శిష్యుడు.
- ఫిఫా ర్యాంకింగ్స్‌లో ఫుట్‌బాల్ ప్రపంచ కప్ విజేత జర్మనీ ప్రథమ స్థానాన్ని సాధించింది. ఇరవైఏళ్ల ర్యాంకింగ్ చరిత్రలో జర్మనీ అగ్రస్థానం పొందడం ఇదే మొదటిసారి కావడం విశేషం. అర్జెంటీనా రెండోస్థానంలో, బ్రెజిల్ ఏడో స్థానంలో నిలిచాయి. అయితే భారత్ 151వ ర్యాంకులో నిలిచింది.

## 18

- భూగర్భంలోని ఖనిజాలను గుర్తించేందుకుగాను జాతీయ భూభౌతిక పరిశోధనా కేంద్రం, 3డి -హై రిజల్యూషన్ సీస్మిక్ సర్వే విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇందుకు సంబంధించిన పరికరాలను రూ.30 కోట్లతో అమెరికానుంచి దిగుమతి చేసుకొన్నారు. వీటితో 5మీ దూరం వరకు సర్వే చేయవచ్చు.
- తెలంగాణ ట్రాన్స్‌కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎస్.ఎ.ఎం రిజ్వీ(తెలంగాణ దక్షిణ విద్యుత్తు పంపిణీ సంస్థ సిఎండి) నియమితులయ్యారు.
- బొగ్గు క్షేత్రాల కేటాయింపుల కుంభకోణానికి సంబంధించిన కేసుల విచారణ నిమిత్తం ప్రత్యేక కోర్టును ఏర్పాటుచేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది.
- ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం సవరణ బిల్లు(పోలవరం బిల్లు)కు రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆమోదం తెలిపారు. ఖమ్మం జిల్లా ఏడు మండలాలకు చెందిన 200 గ్రామాలను నూతన ఆంధ్రప్రదేశ్‌లో కలిపేందుకు ఈ బిల్లును ఉద్దేశించారు.

## 21

- తెలంగాణ రాష్ట్ర బ్రాండ్ అంబాసిడర్‌గా టెన్నిస్ క్రీడాకారిణి సానియా మిర్జాను ప్రభుత్వం ఎంపిక చేసింది.
- భారత కేంద్ర ప్రభుత్వ ఉద్యో గుల శాఖాపరమైన పదోన్నతి పరీక్షలకు సంబంధించి ఎస్సీ/ఎస్టీ ఉద్యోగులకు ఇచ్చిన కొన్ని వెసులుబాట్లను పునరుద్ధరించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. వీటిని 1997లో ఉపసంహరించారు.
- లండన్ ఒలింపిక్స్(షూటింగ్)లో రజత పతకం సాధించిన విజయ్ కుమార్, కామన్వెల్త్ క్రీడల్లో భారత జట్టు పతాకధారిగా ఎంపికయ్యాడు.
- ఇంగ్లాండ్ -అయిదు టెస్టుల సిరీస్‌లో భాగంగా లార్డ్స్‌లో జరిగిన రెండో టెస్ట్‌లో ఇండియా జట్టు 95 పరుగుల తేడాతో విజయం సాధించింది. 28 ఏళ్ల క్రితం ఇదే గ్రౌండ్‌లో కపిల్‌దేవ్ భారత్‌ను గెలిపించడం విదితమే!

## 22

- బాల్య వివాహాలు అధికంగా భారత్, దక్షిణాసియా, ఆఫ్రికా దేశాల్లో జరుగుతున్నాయని 'యూనిసెఫ్' నివేదిక తెలిపింది. దీని ప్రకారం భారత్, నైగర్, బంగ్లాదేశ్, ఛాద్, మాలి, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, గినియా, ఇథియోపియా, బుర్కినా ఫాసో, నేపాల్ మొదటి పది స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా పరిశీలిస్తే మూడింట ఒకవంతు బాల్య వివాహాలు భారతదేశంలోనే జరుగుతున్నట్లు యూనిసెఫ్ ప్రకటించింది.
- దాశరథి కృష్ణమాచార్య 89వ జయంతి సందర్భంగా ఇకపై ప్రతి ఏటా సాహితీ పురస్కారాన్ని అందిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు ప్రకటించారు. గ్రహీతకు రూ. 1,00,116లు ఇస్తారు.
- బీహార్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ టెంకలేని మామిడి పండును రూపొందించింది. దీనికి 'సింధు' అని పేరు పెట్టారు. రత్న, అల్ఫాన్సా హైబ్రిడ్ రకాల మేళవింపుతో ఇది ఉద్భవించిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## 23

- సాహిత్యంలో విశిష్ట పురస్కారంగా పేరుపొందిన మ్యాన్ బుకర్ ప్రైజ్-2014 పోటీకి 'ది లైవ్స్ ఆఫ్ అదర్స్' నవల ఎంపికయింది. లండన్‌లోని భారత సంతతి రచయిత నీల్ ముఖర్జీ దీనిని రచించారు.
- వ్యాపారానికి అనుకూలంగా ఉన్న పరిస్థితులపై 189 దేశాల్లో ప్రపంచబ్యాంకు రూపొందించిన నివేదికలో భారతదేశం 134వ స్థానంలో నిలిచింది. అయితే గత ఏడాది ఇండియా 131 స్థానంలో ఉంది.
- ప్రముఖ పాత్రికేయుడు, బిజెపి ఎంపి తరుణ్ విజయ్, ప్రధాని నరేంద్రమోడీ జీవిత చరిత్రను చైనీస్ భాషలో 'మోడీ ఇన్‌క్రెడిబుల్ ఎమర్జెన్స్ ఆఫ్ ఎ స్టార్' పేరుతో రచించారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం జిల్లా దగ్గరలో ఉన్న 'ఎర్రమట్టి దిబ్బలను', కేంద్ర ప్రభుత్వం భూవిజ్ఞాన వారసత్వ ప్రదేశం(జియోలాజికల్ హెరిటేజ్ సైట్)గా ప్రకటించింది.
- ఉపాధి హామీ పథకంలో భాగంగా రోజు కూలీల కనీస వేతనాన్ని ప్రభుత్వం రూ.149 నుంచి రూ.169కి పెంచింది.
- సదరన్ జోనల్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్‌గా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు నియమితులయ్యారు. ఈయన ఈ పదవిలో ఏడాదిపాటు కొనసాగుతారు. కేంద్ర ప్రభుత్వానికి, దక్షిణాది రాష్ట్రాలకు మధ్య సమన్వయం కుదర్చడంలో సదరన్ జోనల్ కౌన్సిల్ ప్రముఖ పాత్ర వహిస్తుంది. దీనికి కేంద్ర హోం మంత్రి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

## 24

- ప్రముఖ తెలుగు సాహిత్య విమర్శకుడు చేకూరి రామారావు(చేరా) మరణించారు. ఖమ్మం జిల్లా ఇల్లెందులపాడులో ఈయన జన్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో లింగ్విస్టిక్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఈయన రచించిన 'స్మృతి కిణాంకం' వ్యాస సంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ముత్యాల సరాల ముచ్చట్లు, ఆంగ్ల తెలుగు పత్రికా పదకోశం, భాషానువర్తనం, భాషాంతరంగం, భాషా పరివేషం, కవిత్వానానుభవం, తెలుగు వెలుగులు వంటి రచనలతో ఈయన ప్రసిద్ధి పొందారు.



చేకూరి రామారావు(చేరా)

PDF COMPILED BY INFOTHIRST

# రౌండప్ - 2014

- బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ సాంస్కృతిక పర్యాటక శాఖ జీవో(నెం.2) విడుదల చేసింది.
- గ్లాస్గోలో ప్రారంభమైన కామన్వెల్త్ క్రీడల్లో భాగంగా జరిగిన మహిళల వెయిట్ లిఫ్టింగ్ (48 కేజీలు)పోటీలో మణిపూర్‌కు చెందిన సంజిత కుముక్‌చమ్ స్వర్ణం సాధించగా మీరాబాయ్ చాను సయ్‌కోమ్(ఇండియా)కి రజతం, నైజీరియాకి చెందిన ఒగ్రాకి కాంస్యం లభించాయి. పురుషుల వెయిట్ లిఫ్టింగ్(56కేజీలు)లో భారత్‌కు చెందిన సుఖెన్‌డె స్వర్ణం సాధించారు. మలేషియాకు చెందిన పిసోల్ రజతాన్ని, గణేష్ కాంస్యాన్ని దక్కించుకొన్నారు. మహిళల ట్రయథ్లాన్‌లో ఇంగ్లాండ్‌కు చెందిన స్టింప్సన్‌కి స్వర్ణపతకం లభించింది. జూడో పోటీల్లో భారతదేశానికి రెండు రజతాలు, ఒక కాంస్యం లభించాయి.
- భారతీయ బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని కేంద్రం 26 నుంచి 49 శాతానికి పెంచింది.

## 26

- బాల కార్మిక(నిషేధం, నియంత్రణ)చట్టాన్ని, బాల యువత కార్మిక (నిషేధం, నియంత్రణ) చట్టంగా మార్చాలన్న స్థాయిసంఘం సిఫార్సును కేంద్రం ఆమోదించింది. ఈ చట్టానికి సంబంధించి కొత్త సవరణలు చేశారు. 14ఏళ్లలోపున్న పిల్లలతో బాటు 18ఏళ్ల లోపు ఉన్న యువతను కూడా ఈ చట్టపరిధిలోకి చేర్చారు.
- కామన్వెల్త్ క్రీడల్లో భాగంగా జరిగిన మహిళల 10 మీ ఎయిర్ రీఫిల్ విభాగంలో భారత్‌కు చెందిన అపూర్వి చందేలా స్వర్ణం సాధించారు. కాగా 25 మీ విభాగంలో రహి సర్నోబత్(ఇండియా) స్వర్ణాన్ని, అనీసా సయ్యద్(ఇండియా) రజతాన్ని దక్కించుకొన్నారు. మహిళల జూడోలో రజ్వీందర్ కౌర్‌కు కాంస్యం లభించింది

## 27

- కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి(సిబిడిటి)నూతన ఛైర్మన్‌గా కె.వి. చౌదరి(ఇండియన్ రెవెన్యూ సర్వీస్ సీనియర్ అధికారి)నియమితులయ్యారు.
- కామన్వెల్త్ క్రీడల్లో భాగంగా జరిగిన వెయిట్‌లిఫ్టింగ్ మహిళల 63 కేజీల విభాగంలో భారత్‌కు చెందిన పూనమ్ యాదవ్‌కు కాంస్యం లభించింది. పురుషుల 69కేజీల విభాగంలో ఓంకార్ ఒటారి(ఇండియా) కాంస్యాన్ని, షూటింగ్ విభాగానికి సంబంధించి మహిళల డబుల్ ట్రాప్‌లో శ్రేయసి సింగ్ రజతాన్ని సాధించారు. కాగా పురుషుల డబుల్ ట్రాప్‌లో భారత్‌కు చెందిన అసబ్ అహ్మద్ కాంస్యాన్ని దక్కించుకొన్నారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా కోవెలకుంట్ల మండలం గల్లదుర్తిలో ప్రముఖ హోమియో వైద్యశాస్త్ర పితామహుడు శామ్యూల్ హానీమన్ స్మృతి చిహ్నాన్ని ఏర్పాటు చేశారు.

## 28

- తెలంగాణ రాష్ట్రంలో అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నెలకొల్పేందుకు కేంద్రం ఆమోదించింది
- సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం(షార్), బరోడాలోని ఇనాక్స్ సహకారంతో పూర్తి స్వదేశీ విజ్ఞానాన్ని వినియోగించి ద్రవ హైడ్రోజన్ నిల్వ ట్యాంకును రూపొందించింది. దీనిలో 40కిలో లీటర్ల లిక్విడ్ హైడ్రోజన్‌ను నిల్వ చేయవచ్చు.

## 29

- కామన్వెల్త్ పురుషుల రెజ్లింగ్‌లో భారతదేశానికి చెందిన సుశీల్ కుమార్(74 కేజీ ఫ్రీ స్టైల్), అమిత్ కుమార్(57కేజీ ఫ్రీ స్టైల్) స్వర్ణ పతకాలు గెలుచుకొన్నారు. మహిళల రెజ్లింగ్‌లో వినేశ్ పోగట్(48 కేజీ ఫ్రీ స్టైల్)స్వర్ణం సాధించారు. కాగా షూటింగ్ విభాగంలో పురుషుల 25 మీ ర్యాపిడ్ ఫైర్ పిస్టల్‌లో హర్‌ప్రీత్ సింగ్‌కు రజతం లభించింది. 50 మీల రైఫిల్ 3 పొజిషన్‌లో సంజీవ్ రాజ్‌పుట్‌కు రజతం, గగన్ నారంగ్‌కు కాంస్యం లభించాయి. మహిళల 50 మీ రైఫిల్ 3 పొజిషన్‌లో లజ్జ గోస్వామికి కాంస్యం లభించింది.

## 30

- 26వ సైన్యాధ్యక్షుడిగా లెఫ్టినెంట్ జనరల్ దల్బీర్‌సింగ్ సుహాగ్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఈ పదవిలో రెండున్నరేళ్లు కొనసాగనున్నారు.



దల్బీర్‌సింగ్

- సుమారు పదేళ్ల కిందట చెన్నై కుంభకోణంలోని పాఠశాలలో జరిగిన అగ్నిప్రమాద కేసులో స్థానిక న్యాయస్థానం తీర్పు విడుదల చేసింది. ఆ పాఠశాల వ్యవస్థాపకుడు పళని స్వామికి యావజ్జీవ శిక్షతోబాటు రూ. 51.65 లక్షల జరిమానా విధించింది. మరో ఎనిమిదిమందికి అయిదేళ్ల జైలు శిక్ష విధించింది. పదకొండుమందిని నిర్దోషులుగా విడిచిపెట్టారు.
- కామన్వెల్త్ పురుషుల వెయిట్‌లిఫ్టింగ్ 94 కేజీల విభాగంలో చంద్రకాంత్ మాలి(ఇండియా)కు కాంస్యం లభించింది.
- కామన్వెల్త్ మహిళల వెయిట్ లిఫ్టింగ్ 53 కిలోల విభాగంలో స్వర్ణం గెలుచుకొన్న చికా అమలాహా(నైజీరియా) డోపింగ్ టెస్ట్‌లో దొరికిపోవడంతో భారత్‌కు చెందిన మత్స సంతోషికి రజతం, స్వాతి సింగ్‌కు కాంస్యం లభించాయి.
- కామన్వెల్త్ రెజ్లింగ్ మహిళల 58 కేజీల విభాగంలో సాక్షి మాలిక్ (ఇండియా)కు రజతం లభించింది. అలాగే 69 కేజీల విభాగంలో నవజోత్‌కౌర్‌కు కాంస్యం లభించింది.
- ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల మధ్య విభజించి తెలంగాణ ప్రత్యేక వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ప్రొఫెసర్ జయశంకర్ పేరుతో ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు పేరుతో తెలంగాణా పశువైద్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర పశు సంవర్థక శాఖ నిర్ణయించింది.
- భారతదేశ 26వ సైన్యాధ్యక్షుడిగా జనరల్ దల్బీర్‌సింగ్ సుహాగ్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన 30 నెలలపాటు ఈ పదవిలో కొనసాగుతారు. జనరల్ సుహాగ్ 1987లో శ్రీలంక భారత శాంతి పరిరక్షక దళంలో పని చేశారు. కార్గిల్ డ్రాస్ సెక్టార్‌లో అందించిన అత్యుతమ సేవలకుగాను అతి విశిష్ట సేవా పతకాన్ని కూడా పొందారు.



హువా షులి

- చైనా పాత్రికేయురాలు హువా షులి (బైజింగ్ వాణిజ్య పత్రిక వ్యవస్థాపకురాలు, ఎడిటర్), న్యాయవాది వాంగ్ కాన్యా(చైనాలో సెంటర్ ఫర్ లీగల్ అసిస్టెన్స్ టు పొల్యూషన్ విక్టిమ్స్ వ్యవస్థాపకులు)లకు రామన్ మెగసెసె పురస్కారం లభించింది. వీరితోబాటు సౌర్ మర్లినా మనురంగ్(ఇండోనేషియా అంత్రోపాలజిస్ట్), ఒమర్‌ఖాన్ మసౌడి(నేషనల్ మ్యూజియం ఆఫ్ ఆఫ్ఘనిస్థాన్ డైరెక్టర్), రాండి హలసాన్(ఫిలిప్పీన్ టీచర్), ది సిటిజన్స్ ఫౌండేషన్(పాకిస్థాన్ స్వచ్ఛంద సేవా సంస్థ)లకు కూడా ఈ పురస్కారం దక్కింది.
- రెండు నెలలపాటు దేశంలో ఉండేందుకు రచయిత్రి తస్లీమా నస్రీన్‌కు భారత ప్రభుత్వం అనుమతిచ్చింది. ఏడాది వీసా కావాలని తస్లీమా అభ్యర్థించగా ప్రభుత్వం తిరస్కరించి రెండు నెలలకు అనుమతిచ్చింది.
- ఐటి సంస్థ ఇన్ఫోసిస్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా విశాల్ సిక్కా నియమితులయ్యారు.
- నృత్య దర్శకుడు, నటుడు ముక్కు రాజు మరణించారు. వెలుగు నీడలు సినిమాలో పాడవోయి భారతీయుడా అన్నపాటకు ఈయనే డాన్స్ మాస్టర్. ఎర్రసైన్యం, ఒరేయ్ రిక్షా, చీమలదండు సినిమాల్లో నటించారు. '1940లో ఓ గ్రామం' సినిమాలో ఈయన చూపిన ప్రతిభకు నంది పురస్కారం లభించింది.
- కామన్వెల్త్ డిస్కస్ త్రోలో భారత్‌కు చెందిన వికాస గౌడ పసిడి పతకాన్ని సాధించారు. సైప్రస్‌కు చెందిన పారలిస్‌కు రజతం, జమైకాకు చెందిన మోర్గాన్‌కు కాంస్యం లభించాయి. రెజ్లింగ్- 65 కేజీల ఫ్రీ స్టైల్‌లో భారత్‌కు చెందిన యోగేశ్వర్ దత్‌కు స్వర్ణం లభించింది. అలాగే 86 కేజీల ఫ్రీ స్టైల్‌లో పవన్ కుమార్‌కు కాంస్యం లభించింది. అయితే మహిళల 55 కేజీల ఫ్రీ స్టైల్‌లో బబీత కుమారికి స్వర్ణం లభించింది. 63కేజీల ఫ్రీ స్టైల్‌లో గీతిక జక్రాకు రజతం లభించింది.
- కామన్వెల్త్ జిమ్నాస్టిక్స్‌లో భారత్‌కు చెందిన దీప కర్మాకర్‌కు కాంస్యం లభించింది. ఈ విభాగంలో పతకం సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా ఈమె రికార్డు సృష్టించారు. ఇంగ్లాండ్‌కు చెందిన క్లాడియాకు స్వర్ణం, ఎల్సాబెత్ బ్లాక్‌కు రజతం లభించాయి.

# ఆగస్టు

## 1

- మతసామరస్యం, శాంతి, సౌహార్థాలను పెంపొందించేందుకు చేసిన కృషికిగాను ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ముజఫర్ అలీకి 22వ రాజీవ్‌గాంధీ జాతీయ సద్భావనా పురస్కారం లభించింది. ఈయన ప్రముఖ హిందీ చిత్రం ఉమ్రావ్ జాన్‌కు దర్శకత్వం వహించారు. ఈ పురస్కారం కింద అవార్డు, ప్రశంసా పత్రం, రూ.5లక్షల నగదు అందిస్తారు.



దీపిక పల్లికల్

- కామన్వెల్త్ డిస్కస్ త్రో మహిళల విభాగంలో భారత్‌కు చెందిన సీమ పూనియాకు రజతం లభించింది. ఆస్ట్రేలియాకు చెందిన శామ్యూల్స్‌కు స్వర్ణం లభించగా, బ్రిటన్‌కు చెందిన లాలీ కాంస్యం దక్కించుకొన్నారు. మహిళల బాక్సింగ్ 51కేజీల విభాగంలో పింకీ రాణి కాంస్యం సాధించారు.

## 2

- కామన్వెల్త్ క్రీడల స్క్వాష్ పోటీలో దీపిక పల్లికల్, జోష్న చినప్ప పసిడి పతకాన్ని సాధించారు. టేబుల్ టెన్నిస్ పురుషుల డబుల్స్ విభాగంలో శరత్ కమల్, అమల్‌రాజ్ రజతం సాధించారు.

## 3

- గ్లాస్గో- కామన్వెల్త్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్‌లో పారుపల్లి కశ్యప్ పసిడి పతకం సాధించారు. అయితే మహిళల డబుల్స్‌లో జ్వాల- అశ్విని జంటకు రజతం లభించింది. కాగా సింధు, గురుసాయి దత్‌లకు కాంస్యం లభించింది.
- కామన్వెల్త్ హాకీ పోటీల్లో భారత్‌కు రజతం లభించింది.
- కామన్వెల్త్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో ఇంగ్లాండ్‌కు చెందిన భార్యాభర్తలు క్రిస్, గాబి అడ్‌కాక్ స్వర్ణం సొంతం చేసుకొన్నారు.
- అథ్లెటిక్స్- పురుషుల ట్రిపుల్ జంప్‌లో అర్పిందర్ సింగ్‌కు కాంస్యం లభించింది. అయితే దక్షిణాఫ్రికాకు చెందిన మోకోయినాకు స్వర్ణం, నైజీరియాకు చెందిన టోసిన్ ఒకెకు రజతం లభించాయి.
- పన్నెండు రోజులబాటు జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో భారత్‌కు మొత్తం 64 పతకాలు లభించాయి. వీటిలో 15 స్వర్ణాలు, 30 రజతాలు, 19 కాంస్యాలు ఉన్నాయి.

## 12

- ఉపరితలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే పూర్తి స్వదేశీ ఆకాశ్ క్షిపణిని చాందీపూర్ (ఒడిశా) ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి భారత వైమానిక దళం విజయవంతంగా ప్రయోగించింది. ఇది 25కి.మీల దూరం ప్రయాణించడమే కాకుండా 60 కిలోల వార్‌హెడ్‌ను మోసుకెళ్లగల్గుతుంది.
- లోక్‌సభ డిప్యూటీ స్పీకర్‌గా తంబిదురై (అన్నాడిఎంకె ఎంపి) నియమితులయ్యారు.
- సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా జె. రంగనాయకులు మూడోసారి నియమితులయ్యారు. ఈయన ఈ పదవిలో మూడేళ్లబాటు కొనసాగుతారు. ఈయన 2008లో మొదటిసారి, 2011లో రెండోసారి ఈ పదవికి ఎంపికయ్యారు.

## 13

- న్యాయమూర్తుల నియామకానికి జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటుకై ఉద్దేశించిన బిల్లును లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లు గనక చట్టమైతే ప్రస్తుత కొలీజియం వ్యవస్థ రద్దయి ఆరుగురు సభ్యులతో జ్యుడిషియల్ నియామక జాతీయ కమిషన్ ప్రారంభమవుతుంది.
- ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా పనిచేస్తున్న మంజుల్ భార్గవకు(భారత సంతతి) 'ఫీల్డ్స్ మెడల్' లభించింది. నాలుగేళ్లకు ఒకసారి అందించే ఈ పురస్కారాన్ని గణిత నోబుల్‌గా పరిగణిస్తారు. అలాగే న్యూయార్క్ విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా పనిచేస్తున్న సుభాష్ కోట్‌కు 'రోల్ఫ్ నేవాన్లిన్నా' బహుమతి లభించింది.
- ఆహారం, ఎరువులు, చమురుపై సబ్సిడీలు తగ్గించి ద్రవ్యలోటును అదుపుచేసేందుకుగాను ఏర్పాటు చేసిన వ్యయ నిర్వహణ కమిషన్‌కు బిమల్ జలాన్(భారతీయ రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్) నాయకత్వం వహిస్తారు.
- నల్గొండ జిల్లా -నాగార్జునసాగర్‌లో జాతీయ రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ(డిఆర్‌డిఒ), రూ.1600కోట్లతో పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. ఇందుకోసం తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం వంద ఎకరాల స్థలాన్ని కేటాయించింది.

## 14

- న్యాయమూర్తుల నియామకానికి ప్రస్తుతం అమలులో ఉన్న కొలీజియం వ్యవస్థను రద్దుచేసేందుకు రూపొందించిన జ్యుడిషియల్ నియామకాల జాతీయ కమిషన్ బిల్లు-2014కు పార్లమెంటు ఆమోదం తెలిపింది.
- దేశవ్యాప్తంగా ధూమపానం, పొగాకు ఉత్పత్తులపై నిషేధం విధించాలన్న పిల్(ప్రజాప్రయోజన వాజ్యం)పై సుప్రీంకోర్టు, కేంద్ర రాష్ట్రాలకు నోటీసు జారీచేసింది. పొగాకు ఉత్పత్తులపై వస్తున్న ఆదాయం కంటే వాటి వల్ల తలెత్తుతున్న ఆరోగ్య సమస్యల నివారణకు అయ్యే ఖర్చు అధికంగా ఉందని ధర్మాసనం వివరించింది.
- బొగ్గును రవాణా చేసేందుకు గాను కార్మికేల్ బొగ్గు గనికి అబాట్ పాయింట్ కోల్ టర్మినల్‌కు మధ్య 300కి.మీల రైల్వే లైను నిర్మాణానికి ఆస్ట్రేలియా ప్రభుత్వం అంగీకరించినట్లు అదానీ మైనింగ్ తెలిపింది. 2 బిలియన్ డాలర్ల ఈ రైల్వే ప్రాజెక్టు(నార్త్ గలిలీ బేసిన్ రైల్ - ఎన్‌జిబిఆర్)తో ఏటా వంద మిలియన్ టన్నుల బొగ్గును రవాణా చేయవచ్చని సంస్థ వెల్లడించింది.
- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నూతన ఛైర్మన్‌గా రజని రజ్దాన్(యుపిఎస్సీ సభ్యురాలు) ఎంపికయ్యారు.
- నార్వేలో జరిగిన చెస్ ఒలింపియాడ్ టోర్నీలో భారత పురుషుల జట్టుకు కాంస్య పతకం లభించింది. ఈ టోర్నీలో హంగేరికి రజతం దక్కగా 19 పాయింట్లతో చైనా పసిడి పతకాన్ని సొంతం చేసుకొంది. అయితే మహిళల విభాగంలో 20 పాయింట్లతో రష్యా పసిడి పతకాన్ని సాధించగా చైనా రజతాన్ని, ఉక్రెయిన్ కాంస్య పతకాన్ని దక్కించుకొన్నాయి.
- మహారాష్ట్రలో 1990-96 మధ్య కాలంలో పదమూడు మంది పిల్లలను అపహరించి వారిలో తొమ్మిదిమందిని హత్య చేసిన కేసులో కొల్హాపూర్‌కు చెందిన ఇద్దరు అక్కాచెల్లెళ్లకు ఉరిశిక్ష అమలు చేయనున్నారు. వీరికి ముంబయి న్యాయస్థానం 2001లో మరణశిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. వీరి క్షమాభిక్ష పిటిషన్‌ను రాష్ట్రపతి జూలైలో తిరస్కరించారు. భారత్‌లో ఉరిశిక్షకు గురైన తొలి మహిళలు వీరే అవుతారు.

## 17

- విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జవాన్ల పేర్లకు ముందు 'షాహిద్' అనే పేరును ఉంచాలని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ దిలీప్ త్రివేది ఆదేశాలు జారీచేశారు.

## 19

- నాగ్‌పూర్‌లో 'నాగ్‌పూర్ మెట్రోరైల్ కార్పొరేషన్' స్థాపనకు కేంద్రప్రభుత్వం అమోదం తెలిపింది. 38కి.మీల పొడవు, రూ.8,680 కోట్ల అంచనావ్యయంతో ఈ మెట్రో రైల్ ప్రాజెక్టును2018 మార్చిలోపు పూర్తిచేయాలని నిర్ణయించారు.

## 20

- ఢిల్లీ, ఇండియా గేట్ కాంప్లెక్స్‌లో జాతీయ యుద్ధ స్మృతి చిహ్నాన్ని నిర్మించేందుకు, భారత రక్షణ మంత్రి అరుణ్‌జైట్లీ ఆమోదం తెలిపారు. దీనికి రూ.400కోట్లు ఖర్చవుతుందని అంచనా! దీనిమీద 21వేలమంది అమరవీరుల పేర్లను లిఖిస్తారు.
- ఇందిరాగాంధీని హత్యచేసిన వారిపై నిర్మించిన పంజాబీ చిత్రం 'కౌమ్ దే హీరే' విడుదలను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది.

PDF COMPILED BY INFOTHIRST

# రౌండప్ - 2014

## సెప్టెంబరు



జయలలిత

### 23

○ హైదరాబాద్ మెట్రో రైలును కేంద్ర మెట్రో రైలు చట్టం పరిధిలోకి తెస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది.

○ ఎదురు కాల్పుల సంఘటనల్లో సంబంధిత పోలీసు అధికారుల శౌర్యం రుజువయ్యేంతవరకు వారికి ఎటువంటి రివార్డులు ఇవ్వరాదంటూ సుప్రీం కోర్టు మార్గదర్శకాలను సూచించింది. మెజిస్ట్రీరియల్ విచారణ నిర్వహించి నివేదికను జ్యుడీషియల్ మెజిస్ట్రేట్‌కు పంపాలని తెలిపింది.

○ కొత్తగూడెం, మణుగూరులో కొత్తగా ఏర్పాటుచేసే విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణ బాధ్యతను భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌కు అప్పగించారు.

○ ఆసియా క్రీడల్లో పురుషుల స్క్వాష్ పోటీల్లో భారత్‌కు చెందిన సౌరబ్ ఘోషల్‌కు రజతం లభించింది. వుషు పోటీల్లో భారత్‌కు రెండు కాంస్యాలు దక్కాయి. షూటింగ్ పోటీల్లో పురుషుల 10మీల ఎయిర్ రైఫిల్ విభాగంలో భారత షూటర్ అభినవ్ బింద్రా కంచు పతకం సాధించాడు. అదే టీమ్ విభాగంలోకూడా భారత బృందానికి కాంస్యమే లభించింది.

### 24

○ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడి సూచించిన 'స్వచ్ఛ భారత్' కార్యక్రమానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమాలు అయిదేళ్ల కొనసాగుతాయి.

○ ఆసియా క్రీడల్లో భాగంగా జరిగిన పురుషుల లైట్‌వెయిట్ సింగిల్ స్కల్స్‌లో భారత్‌కు చెందిన రోయింగ్ దుష్యంత్ కాంస్యాన్ని సాధించాడు.

### 25

○ తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో ప్రత్యేక ఆరోగ్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రకటించారు. ప్రముఖ ప్రజాకవి కాళోజీ నారాయణరావు పేరుమీద 'కాళోజీ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం'గా నామకరణం చేశారు. ప్రవేశాల ప్రక్రియ ఉమ్మడిగా కొనసాగినప్పటికీ కళాశాలల పనితీరుపై పర్యవేక్షణ, వైద్యవిద్యలో నాణ్యత పెంచడం, పరీక్షల నిర్వహణ వంటి వ్యవహారాలను ఈ యూనివర్సిటీ సొంతంగా నిర్వహిస్తుంది. వైద్య విద్య పట్టాను తెలంగాణ విశ్వవిద్యాలయం పేరుతో ఇస్తారు.

○ యువతలోని నైపుణ్యాన్ని మెరుగుపరచడం తద్వారా ఉపాధి అవకాశాల పెంపు, దాంతో పేదరిక నిర్మూలన లక్ష్యంగా 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన'ను కేంద్రం ప్రారంభించింది. దీని ప్రకారం పట్టణాల్లో ఒక్కోపేదకు రూ.15వేల నుంచి 18వేలతో వారి నైపుణ్యాన్ని పెంపొందించడం, వ్యక్తిగత ప్రాజెక్టులు/బృంద ప్రాజెక్టులకు వడ్డీ రాయితీ ఇచ్చి స్వయం ఉపాధిని ప్రోత్సహించడం, అందుకు రాయితీతో కూడిన వడ్డీ సౌకర్యాన్ని(7శాతం) కల్పించడం, మార్కెట్ ఆధారంగా శిక్షణ కార్యక్రమాలు రూపొందించడం, అందుకుగాను ప్రతి జీవనోపాధి కేంద్రానికి రూ.పది లక్షల పెట్టుబడిని అందించడం, ఆర్థిక సామాజిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసుకోవడానికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం, విక్రయ మార్కెట్లను పెంచడం, నిరాశ్రయులకు శాశ్వత సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తారు. పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ జన్మదినమైన సెప్టెంబరు 25ని 'అంత్యోదయ దివస్'గా పాటిస్తారు.

**○ ప్రధాని నరేంద్ర మోదీ ఆలిండియా రేడియోలో తొలిసారిగా 'మన్ కీ బాత్' పేరుతో డిసెంబర్ 14న దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 15 నిమిషాల సేపు సాగిన ఈ కార్యక్రమం దసరా రోజున ప్రసారమైంది.**



○ ఆసియా క్రీడల్లో భాగంగా జరిగిన సింగిల్ స్కల్స్ విభాగంలో భారత రోయర్ స్వరణ్‌సింగ్ కాంస్య పతకాన్ని సాధించాడు. పురుషుల 8 విభాగంలో భారతజట్టుకు కాంస్యం లభించింది. షూటింగ్ పోటీల్లో భాగంగా జరిగిన 50మీ. రైఫిల్ ప్రోన్‌లో హైదరాబాద్‌కు చెందిన గగన్‌నారంగ్‌కు కాంస్య పతకం లభించింది.

### 26

○ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉపసంహరించుకోవడంతో మహారాష్ట్ర ముఖ్యమంత్రి పృథ్విరాజ్ చవాన్ పదవికి రాజీనామా చేశారు.

○ శాస్త్ర సాంకేతిక రంగాల్లో విశేషంగా కృషిచేసిన పది మంది శాస్త్రవేత్తలకు శాస్త్ర, పారిశ్రామిక పరిశోధన మండలి(సిఎస్ఐఆర్) శాంతి స్వరూప్ భట్నాగర్ పురస్కారాన్ని అందించింది. హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీకి చెందిన ఎస్. వెంకటమోహన్‌కు ఇంజనీరింగ్ సైన్స్ విభాగంలో ఈ పురస్కారం లభించింది. ఈ అవార్డు కింద ఒక్కొక్కరికి రూ.అయిదు లక్షలు ఇస్తారు.

○ 1993 ముంబై పేలుళ్ల కేసులో దోషి యాకూబ్ అబ్దుల్ రజాక్ మెమన్‌కు విధించిన మరణశిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఇతను పెట్టుకున్న రివ్యూ పిటిషన్‌పై బహిరంగ విచారణ జరపాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

### 27

○ తమిళనాడు ముఖ్యమంత్రి జయలలితపై పద్దెనిమిది ఏళ్లుగా కొనసాగుతున్న అక్రమాస్తుల కేసులో బెంగళూరు ప్రత్యేక న్యాయస్థానం ఆమెకు నాలుగేళ్ల జైలుశిక్ష, వంద కోట్ల జరిమానా విధించింది.

○ ఆంధ్రప్రదేశ్‌లో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పేరును నందమూరి తారక రామారావు ఆరోగ్యసేవగా మారుస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

### 28

○ భారత 42వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ హెచ్ఎల్ దత్తు ప్రమాణ స్వీకారం చేశారు.

○ ఆసియా క్రీడల రెజ్లింగ్ పోటీల్లో పురుషుల 65 కేజీల ఫ్రీ స్టయిల్‌లో యోగేశ్వర్ దత్ స్వర్ణ పతకం సాధించాడు. అథ్లెటిక్స్‌లో మహిళల 20 కి.మీల నడక పోటీల్లో భారత్‌కు చెందిన కుశ్‌బీర్ రజతం సాధించారు. అలాగే మహిళల 400మీల పరుగు పందెంలో భారత్‌కు చెందిన పూవమ్మ కాంస్యం గెలిచింది. పురుషుల 400మీల పరుగుపందెంలో రాజీవ్ అరోకియా(భారత్) కాంస్యాన్ని సాధించాడు.

### 29

○ తమిళనాడు ముఖ్యమంత్రిగా ఓ.పన్నీర్ సెల్వం ప్రమాణ స్వీకారం చేశారు.

○ జాతీయ మహిళ కమిషన్ ఛైర్ పర్సన్‌గా లలితా కుమార మంగళం నియమితులయ్యారు.

○ ఆసియా క్రీడల్లో భాగంగా జరిగిన టెన్నిస్ మిక్స్‌డ్ డబుల్స్‌లో సానియా మీర్జా, సాకేత్ మైనేని జోడి స్వర్ణ పతకాన్ని సాధించింది. పురుషుల డబుల్స్‌లో సాకేత్ మైనేనికి రజతం లభించింది. రెజ్లింగ్ పురుషుల 61కేజీల ఫ్రీస్టయిల్ విభాగంలో భజరంగ్‌కు రజతం లభించింది. మహిళల డిస్కస్ త్రో విభాగంలో సీమా పూనియాకు పసిడి పతకం లభించింది.

### 30

○ పౌర అణు ఒప్పందాన్ని తక్షణమే అమలుచేయాలని, ఉగ్రవాద సంస్థలను ఉమ్మడిగా ఐక్యరాజ్య సమితి నేతృత్వంలో నిర్మూలించాలని వైట్‌హౌస్‌లో జరిగిన శిఖరాగ్రసమావేశంలో భారత ప్రధాని మోడి, అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా నిర్ణయించారు.

○ అమెరికా- భారత్‌ల మధ్య 2005లో కుదిరిన రక్షణ ఒప్పందాన్ని మరో పదేళ్ల పొడిగించాలని ఇరు దేశాల రక్షణ మంత్రులు నిర్ణయించారు.

## అక్టోబర్

### 3

○ పారిశుద్ధ్య పథకం స్వచ్ఛ భారత్‌ను గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ న్యూఢిల్లీలో ప్రారంభించారు. స్వచ్ఛ భారత్ అమలుకు అయ్యే మొత్తం వ్యయం రూ.62,009 కోట్లు కాగా, కేంద్ర ప్రభుత్వం రూ. 14,623 కోట్లను అందజేయనుంది. ఈ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా 4,041 పట్టణాల్లో అయిదేళ్లపాటు వివిధ కార్యక్రమాలను చేపట్టనున్నారు. దేశంలోని 2.47 లక్షల గ్రామ పంచాయతీలకు ఏటా రూ. 20 లక్షల చొప్పున అందుతాయి. ఢిల్లీలోని వాల్మీకి బస్తీలో మోదీ స్వయంగా చీపురు పట్టి ఊడ్చారు.

### 4

○ హాంకాంగ్ విద్యార్థుల 'ఆక్యుపై సెంట్రల్ ఉద్యమం' తారాస్థాయికి చేరింది. 2017 ఎన్నికలను సార్వత్రిక ఓటింగ్ హక్కులతో నిర్వహిస్తామన్న చైనా మాట తప్పిందని విద్యార్థులు వాదిస్తుండగా, అన్న మాట ప్రకారమే సార్వత్రిక ఓటింగ్ హక్కులను ఇస్తున్నామంటూ చైనా నేతలు చెబుతున్నారు.

### 5

○ హజ్ యాత్రలో ఈ ఏడాది 20,85,238 మంది యాత్రికులు పాల్గొన్నారని సౌదీ అరేబియా ప్రభుత్వం ప్రకటించింది. వీరిలో 13,89,053 మంది విదేశీయులు ఉండగా వారిలో లక్షా 50 వేల మంది భారతీయులు ఉన్నారు.

○ రాబోయే దశాబ్ద కాలంలో సంపూర్ణ మద్య నిషేధం అమలు దిశగా ప్రయాణిస్తున్న కేరళ ప్రభుత్వం ఇకపై ఆదివారాల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలని నిర్ణయించింది. బార్‌లు సహా విక్రయ కేంద్రాలన్నింటినీ మూసివేసే ఈ కార్యక్రమం అమల్లోకి వచ్చింది. ఇప్పటికే ప్రభుత్వ మద్యం అమ్మకాల సంస్థ ఆధీనంలోని 400 దుకాణాలు మూతపడ్డాయి. అయిదు నక్షత్రాల విభాగంలో ఇతర హోటళ్లకు అనుబంధంగా ఉన్న బార్లను, ఏటా 10 శాతం చొప్పున మద్యం దుకాణాలను మూసివేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. పొగ తాగే వాళ్లకు ఇకపై ఉద్యోగాలను ఇవ్వకూడదని రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగం కావాలంటే ధూమపానాన్ని, ఇతర పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని వదులుకోవాల్సిందేనని స్పష్టం చేసింది.

○ స్వీడన్‌లోని ఉమియా విశ్వవిద్యాలయానికి చెందిన పర్యావరణ శాస్త్రవేత్తలు హై రిజల్యూషన్ ఉపగ్రహ డేటా, సూపర్ కంప్యూటర్లను ఉపయోగించి భూమి పై ఉన్న సరస్సుల సంఖ్యను 11.7 కోట్లుగా నిర్ధారించారు. వీటిలో చాలావరకు మానవులు ఆవాసం ఉండని ప్రదేశాల్లో ఉన్నాయని తమ అధ్యయనంలో తేల్చారు.

**అక్టోబర్ 6**

**○ అంగారక గ్రహ కక్ష్యలోకి భారత దిగ్విజయంగా ప్రవేశపెట్టిన మామ్ ఉపగ్రహ ప్రయోగాన్ని పరిహసిస్తున్నట్లుగా 'ద న్యూయార్క్ టైమ్స్' కార్టూన్ ప్రచురించింది. సెప్టెంబర్ 28న 'ఇండియాస్ బడ్జెట్ మిషన్ టు మార్స్' అనే టైటిల్‌తో ప్రచురితమైన వార్తలో ఈ కార్టూన్ ప్రచురించారు. తదుపరి ఈ వ్యవహారంలో న్యూయార్క్ టైమ్స్ పత్రిక యాజమాన్యం భారత్‌ను క్షమాపణ కోరింది.**




### 7

○ యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) కంటే అమెరికాలోని విద్యా సంస్థల్లో చదువుకోవడానికే భారతీయ పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని బ్రిటీష్ కౌన్సిల్ వెల్లడించింది. ఇప్పటివరకు యూకేకు విద్యార్థులను పంపించడంలో చైనాది మొదటిస్థానం, భారత్‌ది రెండో స్థానం. ఇప్పుడు భారత స్థానాన్ని నైజీరియా తీసుకోనుంది. బ్రిటీష్ కౌన్సిల్ వెల్లడించిన వివరాల ప్రకారం 2024 నాటికి యూకేలో చదివే విదేశీ విద్యార్థుల సం[illegible]1 లక్షలకు చేరనుంది.



ఓ. పన్నీర్

### 8

○ అతి తక్కువ ఖర్చుతో వైద్య పరీక్షలు జరిపి, ఫలితాలను క్షణాల్లో వెల్లడించే సరికొత్త మొబైల్ సేవలను పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ అందుబాటులోకి తెచ్చింది. 'స్వాస్థ్య స్లేట్'గా పిలిచే ఈ పరికరంతో రూ.72కే 33 విలువైన వైద్య పరీక్షలు అందిస్తారు.

### 9

○ ఎబోలా వ్యాధిపై పోరు కోసం ఐక్యరాజ్యసమితికి అత్యధిక విరాళాలు అందిస్తున్న అయిదు దేశాల్లో భారత్ కూడా నిలిచింది. అత్యధికంగా 11.38 కోట్ల డాలర్లను అమెరికా అందించింది. తరవాతి స్థానాల్లో యూరోపియన్ యూనియన్(5.5 కోట్ల డాలర్లు), కెనడా(3.1 డాలర్లు), నెదర్లాండ్స్(2.1 కోట్ల డాలర్లు) ఉన్నాయి. భారత్ 1.25 కోట్ల డాలర్ల విరాళంతో అయిదో స్థానంలో నిలిచింది.

### 10

○ జాతీయ మానసిక ఆరోగ్య విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఆవిష్కరించింది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్ జాతీయ మానసిక ఆరోగ్య విధానాన్ని న్యూఢిల్లీలో ప్రారంభించారు. ఇక నుంచి అక్టోబర్ 10న జాతీయ మానసిక ఆరోగ్య దినంగా పాటించనున్నట్లు మంత్రి ప్రకటించారు.

### 11

○ లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతిని పురస్కరించుకొని 'ఎంపీ ఆదర్శ గ్రామ పథకం' (సంసద్ ఆదర్శ గ్రామ్ యోజన - ఎస్ఏజివై)ను ప్రధాని నరేంద్రమోదీ న్యూఢిల్లీలో ప్రారంభించారు. ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పచ్చదనం, సౌహార్ద్ర సంబంధాలు వీటన్నిటినీ సమాజంలో పెంపొందించడానికి ఎస్ఏజివైని ఈ ఏడాది స్వాతంత్ర్యదినోత్సవంనాడు ప్రధాని ప్రకటించారు. ఈ పథకం కింద ఒక్కో ఎంపి 2019 నాటికి తన నియోజకవర్గంలోని మూడు గ్రామాల్లో సదుపాయాలను అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకోవాలి. తెలంగాణలోని వరంగల్ జిల్లా గంగదేవిపల్లి, గుజరాత్ రాష్ట్రంలోని పన్సారీ గ్రామాలను ఆదర్శంగా తీసుకొని దేశంలోని ప్రతి పల్లె అభివృద్ధి సాధించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

### 14

○ రెండో ప్రపంచయుద్ధ సమయంలో జారీ చేసిన 11 శాశ్వత ఆర్డినెన్సులను, కాలం చెల్లిన మరో 102 చట్టాలను రద్దు చేయాలని లా కమిషన్ సిఫార్సు చేసింది. ఆ ఆర్డినెన్సుల్లో ఒక్కోదాన్ని విడివిడిగా రద్దు చేయాలని సిఫార్సులు చేసింది. ఈ జాబితాలో క్విట్ ఇండియా ఉద్యమం అణిచివేతకు బ్రిటీష్ ప్రభుత్వం తెచ్చిన సైనిక దళాల(ప్రత్యేక అధికారాల) ఆర్డినెన్స్ - 1942, యుద్ధ గాయాల ఆర్డినెన్స్ - 1941, ఇతర ఆర్డినెన్సులు ఉన్నాయి. 77 పాత చట్టాలను పూర్తిగా, 25 రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టాలను పాక్షికంగా తొలగించాలని ప్రభుత్వానికి సమర్పించిన తాజా నివేదికలో లా కమిషన్ సూచించింది. పూర్తి తొలగింపునకు సిఫార్సు చేసిన చట్టాల్లో భూ విక్రయాలకు సంబంధించిన బెంగాల్ రెవెన్యూ చట్టం - 1841 ఉంది.

### 15

○ ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ నవల రచయిత రిచర్డ్ ఫ్లానగన్‌కు మ్యాన్ బుకర్ ప్రైజు(2014) లభించింది. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో థాయిలాండ్-బర్మా డెత్ రైల్వే నిర్మాణం జరుగుతున్నప్పుడు బానిస కార్మికులకు ఎదురైన పరిస్థితుల ఆధారంగా ఆయన రచించిన 'ద నారో రోడ్ టు ద డీప్ నార్త్' నవలకుగాను ఈ పురస్కారాన్ని అందుకొన్నారు.

○రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్ రఘురామ్ రాజన్‌కు 'యూరోమనీ ఉత్తమ సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ అవార్డు(2014)' లభించింది.

# రౌండప్ - 2014

- రేడియో అక్కయ్యగా తెలుగువారికి సుపరిచితురాలైన తురగా జానకీరాణి మరణించారు. 1975 నుంచి 1994 వరకు ఆకాశవాణిలో పనిచేశారు. రెండు సార్లు తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారం, గృహలక్ష్మి స్వర్ణ కంకణం, ఉగాది పురస్కారం, పింగళి వెంకయ్య స్మారక సత్కారం, దక్షిణ మధ్య రైల్వే గౌరవ సత్కారం, సుశీల-నారాయణరెడ్డి సాహితి పురస్కారం, ఆంధ్రసారస్వత పరిషత్తు పరిణతవాణి గౌరవం వంటి అనేక పురస్కారాలు అందుకొన్నారు. ఆంధ్ర మహిళసభ, ఆంధ్ర యువతి మండలి, శ్రామిక విద్యా పీఠం వంటి సంస్థల్లో ప్రముఖ పాత్ర పోషించారు.
- భార్య/ భర్తల్లో ఎవరైనా అక్రమ సంబంధంతో పిల్లలకు జన్మనిస్తే ఆ అంశాన్ని రుజువు చేయడానికి పిల్లలకు డిఎన్ఏ పరీక్ష చేయవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.
- అంగారక గ్రహంమీద నివాసం ఏర్పరచుకోవడానికి ఇప్పుడున్న సాంకేతిక పరిజ్ఞానం సరిపోదని, 2025 లోపు అంగారకుడిమీద కాలనీ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ గ్రహంమీద భారీ స్థాయిలో విడుదలయ్యే ఆక్సిజన్ స్థాయిని నియంత్రించడానికి, మంచుని కరగించి నీటిని తయారుచేయడానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరిజ్ఞానం చాలదని వారు వివరించారు.

**16**

- భారత ఆర్థిక శాఖ ముఖ్య సలహాదారుగా అరవింద్ సుబ్రమణియన్ నియమితులయ్యారు. ఈయన ఈ పదవిలో మూడేళ్లు కొనసాగుతారు.
- అమెరికా పౌరహక్కుల విభాగంలో ప్రిన్సిపల్ డిప్యూటీ అసిస్టెంట్ అటార్నీ జనరల్‌గా భారత సంతతికి చెందిన వనిత గుప్తా(న్యాయవాది) నియమితులయ్యారు. ఈ పదవికి ఎంపికైన తొలి దక్షిణాసియా వ్యక్తి ఈమె కావడం విశేషం.
- ప్రముఖ భారత శాస్త్రవేత్త సంజయ రాజారాంకు ప్రపంచ ఆహార పురస్కారం(వరల్డ్ ఫుడ్ ప్రైజ్) లభించింది. గోధుమల ఉత్పత్తిపై ఆయన చేసిన పరిశోధనలకు గాను ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఇప్పటి దాకా ఈయన సృష్టించిన 480 వంగడాలను ఆరు ఖండాల్లోని 51 దేశాల్లో రైతులు పండిస్తున్నారు.

**17**

- పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన సబ్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి 'నిర్భయ్'ని ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి విజయవంతంగా పరీక్షించారు. ఈ క్షిపణి అణ్వస్త్రాలను మోసుకెళ్లడమే కాకుండా వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను చేధిస్తుందని శాస్త్రవేత్తలు తెలిపారు.
- అమెరికాలోని కార్నెగిమెలన్ విశ్వవిద్యాలయ అధ్యక్షుడు, ప్రముఖ భారతీయ అమెరికన్ శాస్త్రవేత్త పద్మశ్రీ సుబ్రా సురేశ్, 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్(ఐఒఎం)కు ఎంపికయ్యారు. మలేరియా, రక్తసంబంధ వ్యాధులు, కేన్సర్లకు సంబంధించిన కణ యంత్రాంగాలపై ఆయన చేసిన పరిశోధనలకు గాను ఈ గౌరవం లభించింది.

**18**

- శైవక్షేత్రంగా ప్రసిద్ధి పొందిన కీసరగుట్టలో క్రీ.శ. ఆరోశతాబ్దానికి చెందిన జైన విగ్రహాలు బయల్పడ్డాయి. రోడ్డు మార్గాన్ని నిర్మించేందుకు పురావస్తుశాఖాధికారులు నిర్వహించిన తవ్వకాల్లో అడుగున్నర పొడవున్న ఈ పంచలోహ విగ్రహాలతోపాటు ఏనుగు ప్రతిమ కూడా కనిపించినట్లు అధికారులు వెల్లడించారు. వీటి విలువ రూ.కోట్లలో ఉంటుందని అంచనా.
- వాయులీనంలో ప్రసిద్ధి పొందిన సంగీత విద్వాంసుడు ఇవటూరి విజయేశ్వరరావు మరణించారు. ఈయన తన గురువు జ్ఞాపకార్థం ఆంధ్రప్రదేశ్, విజయనగరంజిల్లాలో ద్వారం నరసింగరావు నాయుడు స్మారక సంగీత పాఠశాలను(1961) స్థాపించారు.
- దక్షిణాఫ్రికాలో జరిగిన దేశవాళి టోర్నీలో డాల్ఫిన్స్ ఆటగాళ్లు మోర్నీవాన్‌విక్, కామెరూన్ డెల్ పోర్ట్‌లు 367 పరుగులతో నూతన ప్రపంచ రికార్డు సృష్టించారు. దీనితో సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్ పేరుమీదున్న అత్య ధిక భాగస్వామ్య రికార్డు(331 పరుగులు)ను అధిగమించినట్లయింది.



తురగా జానకీరాణి

**19**

- భారత్‌కు చెందిన హార్షిత్ సౌమిత్రా(అయిదేళ్ల పదకొండు నెలలు) ఎవరెస్ట్ బేస్ క్యాంప్ నుంచి 200 మీటర్ల ఎత్తున్న కాలాపత్తర్ శిఖరాన్ని అధిరోహించి కొత్త రికార్డు సృష్టించాడు. దీనితో ఇప్పటికే ఏడేళ్ల ఆర్యన్ బాలాజీ పేరిట ఉన్న రికార్డును బ్రేక్ చేసినట్లయింది.

**20**

- హైదరాబాద్‌లో రూ.56 కోట్లతో బల్క్ డ్రగ్ జాతీయ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
- తెలంగాణ రాష్ట్రంలోని పది జిల్లాలతో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఏర్పాటయింది. దక్కన్ గ్రామీణ బ్యాంకును తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారుస్తూ కేంద్రం ప్రకటన వెలువరించింది. దీనికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ స్పాన్సర్ బ్యాంక్‌గా వ్యవహరిస్తుంది.

**21**

- ప్రియురాలు రీవా స్టీన్‌క్యాంప్‌ను కాల్చి చంపిన కేసులో దక్షిణాఫ్రికా పారాలింపియన్, స్టార్ స్ప్రింటర్ ఆస్కార్ పిస్టోరియస్‌కు కోర్టు అయిదేళ్ల జైలు శిక్ష విధించింది. సాధారణ అథ్లెట్లతో కలసి ఒలింపిక్స్(2012)లో పోటీచేసిన తొలి వికలాంగ అథ్లెట్‌గా ఇతడు రికార్డు సృష్టించాడు.

**అక్టోబర్ 17**



- **కర్ణాటకలో సుమారు 11 నగరాల పేర్లను మార్చేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను కేంద్రం సమ్మతించింది. చారిత్రక ఆధారాలు, కన్నడ ఉచ్ఛారణ ప్రాతిపదికన పేర్లను పునరుద్ధరించారు. బ్యాంగ్లోర్- బెంగళూరు, మాంగ్లోర్- మంగళూరు, బెళ్లారి- బళ్లారి, బీజాపుర- విజాపుర, బెల్గాం- బెళగావి, చిక్‌మగళూర్- చిక్కమగళూరు, గుల్బర్గ- కల్బుర్గి, మైసోర్- మైసూరు, హోస్పేట్- హోసపేటె, షిమోగ- శివమొగ్గ, హుబ్లి- హుబ్బళ్లి, తుంకూర్- తుమకూరుగా మారనున్నాయి.**

- ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో సభ్యత్వానికి జరిగిన ఎన్నికలో భారత్ వరసగా రెండోసారి విజయం సాధించింది. 47 దేశాలుండే ఈ మండలిలో భారత్ 2017 చివరిదాకా కొనసాగుతుంది.

**22**

- ప్రముఖ పాత్రికేయుడు, 'వాషింగ్టన్ పోస్ట్' మాజీ సంపాదకుడు బెంజమిన్ బ్రాడ్లీ మరణించారు. సంచలనాన్ని సృష్టించిన 'వాటర్‌గేట్' కుంభకోణాన్ని వెలుగులోకి తెచ్చింది ఈయనే.
- పాకిస్థాన్ సాహస బాలిక, నోబెల్ శాంతి బహుమతి విజేత మలాలా యూసఫ్ జాయ్ కి అమెరికా లిబర్టీ మెడల్(స్వేచ్ఛా పతకం) లభించింది.
- ఆసియా క్రీడల్లో కాంస్య పతకాన్ని తిరస్కరించిన భారత బాక్సర్ సరితాదేవిపై అంతర్జాతీయ బాక్సింగ్ సంఘం సస్పెన్షన్ విధించింది.

**24**

- ప్రభుత్వోద్యోగి ఒకసారి పదోన్నతిని నిరాకరిస్తే దానిని తిరిగి అడగడానికి వీలులేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

**25**

- తనపై అత్యాచారానికి ప్రయత్నించిన వ్యక్తిని హత్యచేసిన కేసులో ఇరాక్‌లో రెహానే జబ్బార్ అనే మహిళను ఉరితీశారు. ఆ దేశ మాజీ ఇంటెలిజెన్స్ అధికారి మొర్తేజా అబ్దులాలి సర్బంది హత్యకుగానూ ఈమె ను ఉరితీసినట్లు ఇరాన్ అధికార వార్తాసంస్థ ఐఆర్ఎన్ఏ తెలిపింది.

**26**

- కేంద్ర మాజీ మంత్రి జైరాం రమేష్ నాయకత్వాన 'ఫ్యూచర్ ఎర్త్ ఎంగేజ్‌మెంట్ కమిటీ' వేదిక ఏర్పాటుకానుంది. ప్రపంచ సుస్థిర అభివృద్ధి కోసం యునెస్కో, యుఎన్ ఇపి కూటమి సంయుక్తంగా దీనిని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించాయి. 18మంది సభ్యులుండే ఈ కమిటీ, పర్యావరణ మార్పులు, సవాళ్ల తదితర అంశాలపై సూచనలు అందిస్తుంది.
- హర్యానా నూతన ముఖ్యమంత్రిగా మనోహర్‌లాల్ ఖట్టర్(బిజెపి)ప్రమాణస్వీకారం చేశారు. ఈయన కర్నాల్ నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు.
- సమాచారహక్కు చట్టం కింద దరఖాస్తు పెండింగ్‌లో ఉంటే సంబంధిత దస్త్రాలను ధ్వంసం చేయకూడదని కేంద్ర సమాచార కమిషన్ వెల్లడించింది.
- ఐపిసి 498-ఎ సెక్షన్ కింద కేసు నమోదైనపుడు సదరు వ్యక్తులను హడావిడిగా అరెస్ట్ చేయరాదని పోలీసు అధికారులకు తెలపాల్సిందిగా కేంద్రం, రాష్ట్రాలకు ఆదేశాలు జారీచేసింది.
- డబ్ల్యుటిఎ డబుల్స్‌లో భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా, జింబాబ్వే స్టార్ కారా బ్లాక్ జంటకు టైటిల్ లభించింది. అయితే ఛాంపియన్ సెరెనా విలియమ్స్‌కు డబ్ల్యుటిఎ సింగిల్ టైటిల్ లభించింది.



సదాశివ్ అమ్రాపుర్కర్

**27**

- ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భూదాన ఉద్యమకారుడు బోయినపల్లి వెంకటరామారావు మరణించారు.
- దక్షిణాఫ్రికా ఫుట్‌బాల్ జట్టు కెప్టెన్, గోల్‌కీపర్ సెంజో మియివా మరణించారు. స్నేహితురాలిని దొంగల నుంచి కాపాడే ప్రయత్నంలో అతడు బుల్లెట్ తగిలి అక్కడికక్కడే చనిపోయినట్లు పోలీసులు తెలిపారు.

**28**

- ప్రముఖ పాత్రికేయుడు ఎ.సూర్య ప్రకాశ్, ప్రసార భారతి బోర్డు ఛైర్మన్‌గా నియమితులయ్యారు.
- 'నాయుడమ్మ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆల్టర్నేటివ్స్ సంస్థ ఏటా అందించే నాయుడమ్మ అవార్డుకు ఐక్య రాజ్యసమితి ఉప కార్యదర్శి జనరల్ డా.కాన్డె ఎంకెల్లా ఎంపికయ్యారు.

**30**

- ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని జూన్ 2న నిర్వహించాలని రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించింది.
- ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ టైమ్‌ఫార్మాట్‌ను భారత స్టార్ క్యూయిస్ట్ పంకజ్ అద్వానీ గెలుచుకొన్నాడు. దీనితో ఇతడు పన్నెండు ప్రపంచ టైటిళ్లు సాధించినట్లయింది.

**31**

- రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అం దించడమే లక్ష్యంగా ప్రముఖ బహుళజాతి సంస్థ 'డూపాంట్', హైదరాబాద్‌లో పంటల పరిశోధన కేంద్రాన్ని ప్రారంభించింది. భారతదేశంలో ఉన్న వాతావరణ పరిస్థితులు, పంటల తీరుతెన్నులు, ప్రాంతీయ మార్పుల గురించి ఇక్కడ పరిశోధనలు నిర్వహిస్తారు.
- నల్లధనంపై దర్యాప్తు జరుపుతున్న ప్రత్యేక బృందానికి(సిట్) సలహాదారునిగా కెవి. చౌదరి నియమితులయ్యారు.

## నవంబర్

**1**

- ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా భారతీయ మహిళ బ్యాంకు కార్యాలయాన్ని కాకినాడలో ప్రారంభించారు.

**3**

- ప్రముఖ బాలీవుడ్ నటుడు సదాశివ్ అమ్రాపుర్కర్ మరణించారు. 'అర్ధసత్య' చిత్రానికిగాను ఉత్తమ సహాయ నటుడిగా, 'సడక్' చిత్రానికిగాను ఉత్తమ ప్రతినాయకుడిగా ఫిలింఫేర్ పురస్కారాల్ని అందుకొన్నారు. 'ఆంఖేన్', 'ఇష్క్', 'కూలీనెం1', 'గుప్త్', 'ది హిడెన్ ట్రూత్' చిత్రాల్లో ఆయన నటించారు.
- భారత్, జపాన్ మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు కృషిచేసిన భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్‌కు 'ద గ్రాండ్ కార్డాన్ ఆఫ్ ద ఆర్డర్ ఆఫ్ ద పాలోనియా ఫ్లవర్స్' పురస్కారం లభించింది. ఇది జపాన్‌లో అత్యున్నతమైన పురస్కారం.
- జాతీయ ఓపెన్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగిన 400 మీల పరుగు పందెంలో ఎం.ఆర్. పూవమ్మకు స్వర్ణం లభించింది. కాగా 800 మీల పరుగులో టింటు లుకా, లాంగ్‌జంప్‌లో అంకిత్‌శర్మ బంగారు పతకాలు సాధించారు.
- యుఎస్ గ్రాండ్ ప్రీలో హమిల్టన్ ప్రథమ స్థానంలో నిలిచాడు. నికో రోస్‌బెర్గ్ ద్వితీయ స్థానంలోను, డానియల్ రికార్డో మూడో స్థానంలో నిలిచారు.

**4**

- భారత నౌకా దళానికి చెందిన ఐఎన్ఎస్ సింధు కీర్తి జలాంతర్గామిని హిందుస్థాన్ షిప్‌యార్డ్ బిల్డింగ్ డాక్‌లో ప్రవేశపెట్టారు.
- ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో మానవాదిత్య రాథోడ్‌కు పసిడి పతకం లభించింది. ఇతడు భారత షూటర్ రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ కుమారుడు. ఇతనికి గత ఏడాది జాతీయ ఛాంపియన్‌షిప్‌లో కూడా స్వర్ణం లభించింది.

**6**

- తూర్పు నౌకాదళానికి చెందిన టిఆర్‌వి-72(టోర్పడో రికవరీ వెహికిల్-72) నౌక బంగాళాఖాతంలో మునిగిపోయింది.

**7**

- ప్రముఖ రచయిత్రి ద్వివేదుల విశాలాక్షి విశాఖపట్నంలో తుదిశ్వాస విడిచారు. ఆమె వైకుంఠపాళి, మారిన విలువలు, గ్రహణం విడిచింది వంటి నవలలు రచించారు.
- మహిళల భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం 181 టోల్ ఫ్రీ నెంబర్‌ను ప్రవేశపెట్టింది.

**8**

- రెండు సీట్ల తేజాస్ శిక్షణ విమానం తొలి ప్రయాణం విజయవంతమైంది. విమానాన్ని గ్రూప్ కెప్టెన్ అనూప్ కబడ్‌వాల్‌తో పాటు కెప్టెన్ వివర్త్ సింగ్ నడిపించారు.
- మతిమరుపుతో బాధపడే వారి సంఖ్య 2050 నాటికి భారత్‌లో కోటి ఇరవై లక్షలకు చేరే అవకాశం ఉందని ఐడిఎ(అల్జీమర్స్ డిసీజ్ ఇంటర్నేషనల్) అనే సంస్థ ఓ నివేదికలో వెల్లడించింది.
- చెరువుల పునరుద్ధరణకు 'మిషన్ కాకతీయ' కార్యక్రమాన్ని చేపట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు.

**9**

- అణ్వస్త్ర సామర్థ్యమున్న మధ్యశ్రేణి క్షిపణి అగ్ని-2ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. 2వేల అడు గుల దూరంలోని లక్ష్యాన్ని చేదించే ఈ అస్త్రాన్ని ఒడిశా తీరంలోని వీలర్ ఐలాండ్ నుంచి ప్రయోగించారు.
- ఫోర్బ్స్ మేగజైన్ రూపొందించిన 'శక్తిమంతమైన 50 మంది మహిళల జాబితా'లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్‌పర్సన్ అరుంధతీ భట్టాచార్య దేశంలోనే ప్రథమ స్థానాన్ని దక్కించుకొన్నారు. కాగా ఐసిఐసిఐ ఎండి చందాకొచ్చర్ రెండో స్థానంలో, యా క్సిస్ బ్యాంక్ ఎండి శిఖాశర్మ మూడో స్థానంలో నిలిచారు.

**12**

- మహిళలు, బాలికల భద్రత, రక్షణ కోసం ఏర్పాటు చేసిన కమిటీకి ఛైర్‌పర్సన్‌గా పూనం మాలకొండయ్యను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది.

- **మహారాష్ట్ర షోలాపూర్ జిల్లా సాంగోలా నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల్లో గణపత్‌రావు దేశ్‌ముఖ్(పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ) వరసగా పదకొండో సారి ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు సృష్టించాడు. ఇదే నియోజక వర్గంనుంచి ఈయన 54 ఏళ్లుగా శాసనసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు.**



# రౌండప్ - 2014


దిలీప్ వెంగ్ సర్కార్

○ భారత తొలి ప్రదాని జవహర్‌లాల్ నెహ్రూ 125వ జయంతిని పురస్కరించుకొని విదేశాంగ మాజీ కార్యదర్శి నిరుపమారావుకు 'జవహర్‌లాల్ నెహ్రూ ఫెలోషిప్'ను ప్రకటించారు. దీనితో 'చరిత్ర రాజకీయాలు:భారత్-చైనా, 1949-1962' ప్రాజెక్టుపై ఈమె పనిచేస్తారు.

○ గంటకు 66 వేల కిమీల వేగంతో ప్రయాణిస్తున్న అంతరిక్ష నౌక 'రోసెటా' దాదాపు అంతే వేగంతో కదులుతున్న '67 పి/చర్యుమోవ్-జెరాసిమెంకో' తోకచుక్క మీద దిగి ఫిలే ల్యాండర్‌ను వదిలింది. దీనితో ఈ నౌక తోకచుక్క మీద దిగిన తొలి అంతరిక్ష వాహనంగా చరిత్ర సృష్టించింది.

○ ఓస్లోలో జరిగిన డిజిటల్ విన్నర్ కాన్ఫరెన్స్-2014లో హైదరాబాద్‌కు చెందిన రఘు కంచుస్తంభం(కాన్సెప్ట్ వేవ్స్ వ్యవస్థాపకులు, సిఇఒ)కు 'బెస్ట్ యాప్ ఇన్ ఏషియా' అవార్డు లభించింది. మొబైల్ అప్లికేషన్ లైఫ్లీ హుడ్360(ఎల్ 360)ను అభివృద్ధి చేసినందుకుగాను ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. దీనికింద లక్ష నార్వే క్రోన్లు ఇస్తారు.

○ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంనుంచి తెలంగాణలోని హైదరాబాద్ వరకు చమురు పైప్‌లైన్ నిర్మిస్తున్నట్లు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రకటించింది.

14

○ ఉపరితలం నుంచి ఉపరితలంలోని లక్ష్యాలను ఛేదించే పృథ్వీ 2, ధనుష్ బాలిస్టిక్ క్షిపణులను భారత్ విజయవంతంగా పరీక్షించింది. ఒడిశాలోని చాందీపూర్ ఇంటి గ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి ఈ ప్రయోగం జరిపారు. ఇవి 500 నుంచి వెయ్యి కిలోల వార్‌హెడ్‌ను మోసుకెళతాయి.

○ అంతర్జాతీయ బాక్సింగ్ సంఘంలో 'బాక్సింగ్ ఇండియా'కు శాశ్వత సభ్యత్వం లభించింది.

15

○ లాంగ్ మార్చ్ -2సి రాకెట్‌ను ఉపయోగించి చైనా, యవోగాన్-23 రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాన్ని పరీక్షించింది. ఇది ప్రకృతి వనరులు, పంట దిగుబడుల అంచనా, శాస్త్ర పరిశోధనలు, వైపరీత్యాలు వంటి అంశాలకు సంబంధించి సేవలు అందిస్తుంది.

○ ప్రముఖ న్యాయ కోవిదుడు జస్టిస్ విఆర్ కృష్ణయ్యర్‌ను ఈ ఏడాదికి గాను కెఆర్ నారాయణన్ పురస్కారానికి ఎంపిక చేశారు.

16

○ అసోసియేషన్ ఆఫ్ మినిమల్ యాక్సెస్ సర్జన్స్ ఆఫ్ ఇండియా -అమసి జాతీయ అధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన డా. సురేష్ చంద్ర ఎన్నికయ్యారు. ఈయన ఈ పదవిలో రెండేళ్లు కొనసాగుతారు.

17

○ తెలంగాణ రాష్ట్ర పక్షిగా పాలపిట్టను ఎంపిక చేశారు. రాష్ట్ర జంతువుగా జింక, రాష్ట్ర వృక్షంగా జమ్మిచెట్టు, రాష్ట్ర పుష్పంగా తంగేడును ప్రకటించారు.

○ తమిళనాడు రాష్ట్ర మానవహక్కుల సంఘం ఛైర్ పర్సన్‌గా జస్టిస్ టి. మీనాకుమారి నియమితులయ్యారు.

○ ఉపరితలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను సాధించే సామర్థ్యమున్న 'ఆకాశ్ క్షిపణి'ని ఒడిశా చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి భారత దేశం విజయవంతంగా పరీక్షించింది. దీనిని పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించారు.

○ అణ్వస్త్రాన్ని మోసుకెళ్లే 'షహీన్-1ఎ' క్షిపణిని పాకిస్థాన్ విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి సునాయాసంగా 900కి.మీల దూరంలోని లక్ష్యాలను చేరుకొంటుంది.

18

○ పట్నా హైకోర్టు ప్రదాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎల్. నర్సింహా రెడ్డి నియమితులయ్యారు.



**○ ప్రముఖ ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ ఫిలిప్ హ్యూస్ మరణించారు. షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్ సందర్భంగా ఫాస్ట్ బౌలర్ సీన్ అబాట్ వేసిన బౌన్సర్‌తో హ్యూస్ తలకు బలమైన గాయమైంది.**

○ గనుల్లో అక్రమంగా తవ్వకాలు జరపడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ నిబంధనలు ఉల్లంఘించినవారికి జైలుశిక్ష కాలాన్ని, జరిమానాను పెంచాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు గనులు, ఖనిజాల సవరణ ముసాయిదా బిల్లు-2014లో కీలక ప్రతిపాదనలు చేసింది.

○ ప్రముఖ కవి, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు 2014కిగాను గురజాడ విశిష్ట పురస్కారం లభించింది.

○ కోల్ ఇండియా ఛైర్మన్‌గా సుతీర్థ భట్టాచార్య(సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్) ఎంపికయ్యారు.

○ 'ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్స్' బోర్డు సభ్యులుగా హోర్మజ్ మసానీ (ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్స్, ముంబయి సెక్రటరీ జనరల్) వరసగా నాలుగోసారి ఎన్నికయ్యారు.

○ భారత హాకీ కోచ్ టెర్రీవాల్ష్ పదవికి రాజీనామా చేశారు.

○ భారత మాజీ కెప్టెన్ దిలీప్ వెంగ్ సర్కార్‌కు బిసిసిఐ, కల్నల్ సికె నాయుడు జీవితకాల సాఫల్య అవార్డును ప్రకటించింది.

19

○ మాదక ద్రవ్యాల రవాణాకేసులో మరణ శిక్ష పడిన అయిదుగురు భారత జాలర్లకు శ్రీలంక అధ్యక్షుడు మహిందా రాజపక్సే క్షమాభిక్ష ప్రసాదించారు.

నవంబర్ 25



**○ ఐక్యరాజ్యసమితి దక్షిణాసియా మహిళ సుహృద్భావ ప్రచార కర్తగా టెన్నిస్ క్రీడాకారిణి సానియా మిర్జా నియమితులయ్యారు. యుఎన్ గుడ్‌విల్ అంబాసిడర్‌గా నియమితురాలైన తొలి దక్షిణాసియా మహిళ సానియానే. దక్షిణాసియా పిల్లల్లో ముఖ్యంగా బాలికలకు రోల్ మోడల్‌గా ఆమె నిలిచారు. ఈ హోదాలో సానియా భారతదేశంలో బాల బాలికల లైంగిక నిష్పత్తి పెంపునకు, భ్రూణహత్యల నివారణకు, లైంగిక సమానత్వం తదితరాల కోసం పాటుపడతారు. ఇప్పటికే యుఎస్ గుల్‌విల్ అంబాసిడర్‌గా ఉన్న బ్రిటిష్ నటి ఎమ్మా వాట్సన్, అకాడమీ అవార్డ్ విన్నర్ నికోలె కిడ్‌మన్, థాయ్‌లాండ్ యువరాణి బజ్రా కిటియాబా మహిడోల్, భారత నటుడు ఫర్హాన్ అక్తర్‌తో కలసి సానియా పనిచేస్తారు.**

○ ఈ ఏడాదికి(2014)గాను భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో)కు ఇందిరాగాంధీ శాంతి, నిరాయుధీకరణ, అభివృద్ధి బహుమతి లభించింది. మార్స్ ఆర్బిటర్ మిషన్ ప్రయోగం విజయవంతం కావడం, అంతరిక్షాన్ని శాంతియుత అవసరాలకు వినియోగించడంలో అంతర్జాతీయ సహకారాన్ని మెరుగుపరిచే దిశలో కృషి చేసినందుకుగాను ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నట్లు భారత ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ ప్రకటించారు.

20

○ సిఆర్ఐ పంప్స్‌కు ఫ్రాస్ట్ అండ్ సులివన్ అవార్డు లభించింది.

○ ఐఎన్‌జి వైశ్యా బ్యాంకును రూ.15000 కోట్లతో కొనుగోలు చేస్తున్నట్లు కోటక్ మహేంద్రా బ్యాంకు ప్రకటించింది. దీనితో భారతదేశంలోనే నాలుగో పెద్ద బ్యాంకుగా కోటక్ మహేంద్రా అవతరిస్తుంది.

21

○ శాస్త్ర సాంకేతిక రంగాల్లో అందించిన సేవలకుగాను భారత అమెరికన్ శాస్త్రవేత్త థామస్ కైలధ్‌కు అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా అధ్యక్ష పథకాన్ని ప్రదానం చేశారు.

○ సీనియర్ పాత్రికేయులు ఎన్. రామ్‌కు ఎన్. రామచంద్రన్ ఫౌండేషన్ పురస్కారం లభించింది.

22

○ ఢిల్లీలోని జామా మసీదు ఇమామ్ సయ్యద్ అహ్మద్ బుఖారీ తన కుమారుడు షాబాన్ బుఖారీని ఉప ఇమామ్‌గా నియమించాడు.

23

○ భారత్‌కు చెందిన ఇద్దరికి, ఇటలీకి చెందిన నలుగురికి వాటికన్ 'సెయింట్‌హుడ్' లభించింది. పోప్ ఫ్రాన్సిస్, కేరళకు చెందిన ఫాదర్ కురియకోస్ ఇలియాస్ ఛవారా, సిస్టర్ యూఫ్రేసియాలను సెయింట్‌లుగా ప్రకటించారు.

○ దక్షిణ ఈజిప్టులోని నైల్ నదీ తీరాన నిలువెల్లా ఆభరణాలతో ఉన్న ఒక మమ్మీని స్పెయిన్ పురాతత్వ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. సుమారు నాలుగు వేల ఏళ్ల నాటిదిగా భావిస్తున్న ఈ మహిళ మమ్మీకి 'లేడీ ఆఫ్ ది జ్యువెల్స్'గా నామకరణం చేశారు.

○ సత్యసాయి డీమ్డ్ విశ్వవిద్యాలయ ఉపకులపతిగా కెబిఆర్ వర్మ నియమితులయ్యారు.

○ ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు డాక్టర్ నాగభైరవ పురస్కారాన్ని ప్రదానం చేశారు.

24

○ దీర్ఘకాలంపాటు(అయిదేళ్లు) కేంద్ర చమురు శాఖ మంత్రిగా పనిచేసిన కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు మురళీ దేవరా మరణించారు. ఈయన 1977లో ముంబయి మేయర్‌గా ఎన్నికయ్యారు. ఆ తరవాతి కాలంలో ముంబయి నుంచి నాలుగుసార్లు లోక్‌సభకు, మూడుసార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారు.

○ హిందూమహాసముద్రంలో అండమాన్ దీవులకు సమీపంలో అరుదైన ఖనిజ సంపద ఉన్నట్లు ఎన్‌జిఆర్ఐ శాస్త్రవేత్తలు గుర్తించారు. సమీపంలోని అఫానాసియా నికితిన్ సీమౌంట్స్ పర్వతాలపై పేరుకొన్న కోబాల్ట్ పొరలపై జరిపిన పరిశోధనల్లో అక్కడ సెరియం మూలకం ఉన్నట్లు తేలింది.

○ అవంతా గ్రూప్‌కు చెందిన 600మెగావాట్ల కోర్బా వెస్ట్ యూనిట్‌ను రూ.4,200 కోట్లతో కొనుగోలు చేస్తున్నట్లు అదాని పవర్ ప్రకటించింది. ఈ కంపెనీ ఇటీవలే లాంకో ఇన్‌ఫ్రా నుంచి 1200 మెగావాట్ల ఉడిపి ప్లాంటును సొంతం చేసుకొంది.

○ ప్రముఖ సినీ నటుడు, రచయిత గొల్లపూడి మారుతీరావుకు 2015కిగాను లోక్‌నాయక్ ఫౌండేషన్ సాహిత్య పురస్కారం లభించింది. దీనికింద రూ.1.25లక్షల నగదు ఇస్తారు.

○ అమెరికా రక్షణమంత్రి ఛక్ హగెల్ రాజీనామా చేశారు.

○ హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రాజెక్టుకు సూచనలు, సలహాలు అందించేందుకు ఫ్రాన్స్ సంసిద్ధత వ్యక్తం చేసింది. మెట్రో అందుబాటులోకి వచ్చిన తరవాత ప్రజారవాణ వ్యవస్థను మెరుగుపరచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలను సూచిస్తుంది.

25

○ అమెరికాకు చెందిన పాపాజాన్స్ ఇంటర్నేషనల్ తన భారత ఫ్రాంఛైజీ 'ఓమ్ పిజ్జా అండ్ ఈట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో దక్షిణ భారతంలోని పిజ్జా కార్నర్ స్టోర్లను విలీనం చేసుకోవడానికి ఒప్పందం కుదుర్చుకొంది.

○ మాగ్నస్ కార్ల్‌సన్‌కు ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని నిలబెట్టుకున్నాడు. ట్రోఫీతోపాటు ఆయనకు రూ.4 కోట్ల 56 లక్షల ప్రైజ్‌మనీ దక్కించుకొన్నాడు. రన్నరప్‌గా నిలిచిన భారత ఆటగాడు ఆనంద్‌కు రూ.3 కోట్ల 4 లక్షల ప్రైజ్‌మనీ లభించింది.

○ ప్రముఖ కథక్ నర్తకి సితారా దేవి మరణించారు. ఈమె సంగీత్ నాటక అకాడమీ అవార్డుతోపాటు పద్మశ్రీ, కాళిదాస్ గౌరవ పురస్కారాలను అందుకొన్నారు. మదరిండియా, నగీనా, రోటీ, వతన్ చిత్రాల్లో ఆమె నృత్యం చేశారు.

○ 40 కన్నా తక్కువమంది కార్మికులు ఉన్న సంస్థలకు వర్తించే కార్మిక చట్ట సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది.

○ మరణశిక్షను తాత్కాలికంగా నిలిపివేయాలన్న ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిది సభ ముసాయిదా తీర్మానాన్ని భారత దేశం వ్యతిరేకించింది. ఈ సందర్భంగా జరిగిన ఓటింగ్‌లో 114 దేశాలు అనుకూలంగా ఓట్ చేయగా 36 దేశాలు వ్యతిరేకించాయి.

○ భారత ప్రెస్ కౌన్సిల్ అధ్యక్షుడిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సీకె ప్రసాద్ నియమితులయ్యారు.


నిరుపమారావు

26

○ ప్రధానమంత్రి భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించే 'ప్రత్యేక రక్షణ దళం' నూతన డైరెక్టర్‌గా ఎస్ఎస్ చతుర్వేది తాత్కాలికంగా నియమితులయ్యారు.

30

○ క్రీపూ 125నాటిదిగా భావిస్తున్న ప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైన కంప్యూటర్‌కు సంబంధించిన 'అతికైతెరా మెకానిజం' ఇంకా పురాతనమైనదని వాషింగ్టన్ అధ్యయనాలు చెబుతున్నాయి. 1901లో ఓ గ్రీకు ఓడలో దొరికిన ఈ కంప్యూటర్ క్రీపూ 205నాటిదని శాస్త్రవేత్తలు వెల్లడించారు.

○ ఇజ్రాయెల్‌లోని అశ్‌దోద్ నగరంలో స్థానికంగా జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌లో బంతి బలంగా తగలడంతో అంపైర్ హిలెల్ అవాస్కర్(ప్రవాస భారతీయుడు) మరణించారు. ఈయన ముంబయిలో జన్మించారు.

○ మకావు గ్రాండ్ ప్రి బ్యాట్‌మింటన్ టోర్నీలో పి.వి సింధుకు టైటిల్ లభించింది.

## డిసెంబర్

1

○ సమాచార సాంకేతిక పరిజ్ఞాన సంస్థలను ఒకే ఛత్రం కిందికి తీసుకొచ్చేందుకు రూపొందించిన 'ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)బిల్లు-2014ను రాజ్యసభ మూజువాణి ఓటుతో మోదించింది. అయితే ఈ బిల్లుకు నవంబరు 26న లోక్‌సభ అంగీకారం తెలిపింది.

○ ఆస్ట్రేలియాలో జరుగనున్న ప్రపంచ కప్ క్రికెట్ 2015కు ప్రదాన స్పాన్సర్‌గా ప్రముఖ టైర్ల కంపెనీ ఎంఆర్ఎఫ్ ఇండియా లిమిటెడ్ వ్యవహరించనుంది. దీనితో ఈసంస్థ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు గ్లోబల్ పార్టనర్‌గా మారుతుంది.

2

○ భోపాల్ గ్యాస్ దుర్ఘటన జరిగి 30 ఏళ్లు పూర్తయింది. 1984, డిసెంబర్ 2న రాత్రి మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఈ విషాదం చోటుచేసుకుంది.

○ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి పుట్టిన రోజు(డిసెంబరు 25)ను జాతీయ 'సుపరిపాలన దినోత్సవం'గా పాటించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

○ హిందీ నటుడు దేవేన్ వర్మ(78) పుణెలో మరణించారు. ఆయన 'దిల్, అందాజ్ అప్నా అప్నా, దిల్‌తో పాగల్ హై' తదితర 100కు పైగా చిత్రాల్లో నటించారు.

○ నేర నేపథ్యం ఉన్నవారిని, జైలుశిక్ష అనుభవించినవారిని పోలీసు బలగాల్లో చేర్చుకోవద్దని సుప్రీంకోర్టు సూచించింది.

○ కాంగ్రెస్ సీనియర్ నేత, మహారాష్ట్ర తొలి ముస్లిం ముఖ్యమంత్రి ఎ.ఆర్. అంతూలే మరణించారు. ఈయన 1980 జూలై నుంచి 1982 జనవరి వరకు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశారు. యుపిఎ ప్రభుత్వంలో మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేశారు.

○ సూపర్ కంప్యూటర్ రంగంలో దేశ అవసరాలను తీర్చడంతో పాటు ప్రపంచానికి దీటుగా ఎదిగేందుకు 'జాతీయ సూపర్ కంప్యూటింగ్ మిషన్' ను ప్రారంభిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

○ 2014, నవంబర్ 27న క్రికెట్ మ్యాచ్‌లో బంతి తగిలి మరణించిన ఆస్ట్రేలియా క్రికెటర్ ఫిలిప్ హ్యూస్ అంత్యక్రియలు ఆస్ట్రేలియాలోని మాక్స్‌విలేలో జరిగాయి.

3

○ సిబిఐ కొత్త డైరెక్టర్‌గా 1979 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అనిల్‌కుమార్ సిన్హా బాధ్యతలు స్వీకరించారు.

4

○ ముంబయి తీరంలో అరేబియా సముద్రం ఒడ్డున ఛత్రపతి శివాజీ భారీ విగ్రహాన్ని నెలకొల్పేందుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి ఇచ్చింది.

PDF COMPILED BY INFOTHIRST

# రౌండప్ - 2014

○ హర్యానా అదనపు అడ్వొకేట్ జనరల్(ఏఏజి)గా తెలంగాణకు చెందిన న్యాయవాది ఉదయ్ కుమార్ సాగర్ నియమితులయ్యారు.

○ ఆక్స్‌ఫర్డ్ నిఘంటువులో కొత్తగా వెయ్యి పదాలు, పదబంధాలు చేర్చారు.

○ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.ఆర్ కృష్ణయ్యర్ కొచ్చిలో మరణించారు.

○ నౌకాదళ దినోత్సవం సందర్భంగా తూర్పు నౌకాదళం విశాఖ పట్నం ఆర్.కె. బీచ్ వద్ద విన్యాసాలను నిర్వహించింది.

○ జర్మనీలోని మెగ్డేబర్గ్‌లో జరిగిన 'మిస్ ఇంటర్ కాంటినెంటల్-2014' అందాల పోటీల్లో థాయ్‌లాండ్‌కు చెందిన వాంగ్ పాటాపోర్న్ అనే యువతి విజేతగా నిలిచింది.

○ ఆడ పిల్లల కోసం కేంద్ర ప్రభుత్వం 'సుకన్య సమృద్ధి ఖాతా' పథకాన్ని ప్రారంభించింది. చిన్న మొత్తాలను సేకరించడం, వాటిని అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించడం ఈ పథకం లక్ష్యం.

## 5

○ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ దిలీప్ బాబాసాహెబ్ భోస్లే నియమితులయ్యారు.

## 6

○ కర్ణాటక సంగీత విద్వాంసుడు డాక్టర్ నేదునూరి కృష్ణమూర్తి(87) విశాఖపట్నంలో మరణించారు.

○ ప్రముఖ గాయని ఆశాభోంస్లేకు దుబాయి అంతర్జాతీయ చలన చిత్రోత్సవం(డిఫ్) జీవితకాల పురస్కారాన్ని ప్రకటించింది.

○ బంగ్లాదేశ్ ఓపెన్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ ఛాలెంజ్ టోర్నీలో హైదరాబాద్‌కు చెందిన సిక్కిరెడ్డి, ప్రద్న్య గాద్రె జంట మహిళల డబుల్స్ టైటిల్‌ను గెలుచుకుంది.

○ సిఆర్‌పిఎఫ్‌కు డైరెక్టర్ జనరల్‌గా ప్రకాష్‌మిశ్రా నియమితులయ్యారు.

## 9

○ స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన అధునాతన పినాక మార్క్-2 రాకెట్‌ను భారత్ విజయవంతంగా పరీక్షించింది.

## 11

○ ప్రధానమంత్రితో పాటు ఇతర వివిపిల భద్రతను పర్యవేక్షించే స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్పిజి) అధినేతగా వివేక్ శ్రీవాత్సవ నియమితులయ్యారు.

○ భారత్‌లో అమెరికా రాయబారిగా రిచర్డ్ రాహుల్ వర్మ (46) నియామకంపై అమెరికా సెనెట్‌లో ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుంది.

## 12

○ '2014- చైనా శాంతి బహుమతి' క్యూబా కమ్యూనిస్టు దిగ్గజం ఫిడెల్ క్యాస్ట్రోకు లభించింది.

○ కర్ణాటక అసెంబ్లీలో మొబైల్ ఫోన్ల వినియోగంపై నిషేధం విధించారు.

○ బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో ఆసియా లోనే అత్యంత ధనికుడైన వ్యక్తిగా అలీబాబా ఈ-కామర్స్ అధినేత జాక్‌మా నిలిచారు.

## 13

○ జాతీయ అవార్డు సాధించిన హిందీ చిత్రం 'జల్ 87వ ఆస్కార్ అవార్డుల రేస్‌లో నిలిచింది.

○ ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐబి) అధిపతిగా 1979 బ్యాచ్ కేరళ క్యాడర్ ఐపిఎస్ అధికారి దినేశ్వర్ శర్మ నియమితులయ్యారు.

○ మారిషస్ ప్రధానమంత్రిగా అనిరుధ్ జగన్నాథ్‌ను నియమిస్తూ అధ్యక్షుడు కైలాస్ పర్యాగ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## 16

○ అమెరికా సర్జన్ జనరల్‌గా 37 ఏళ్ల భారతీయ అమెరికన్ వివేక్ మూర్తి నియామకాన్ని సెనెట్ ఆమోదించింది.

○ పాకిస్థాన్‌లోని పెషావర్‌లో సైన్యం నిర్వహిస్తున్న పాఠశాలలోకి పారా మిలటరీ అధికారుల దుస్తుల్లో వచ్చిన ఏడుగురు ఆత్మాహుతి దళ తాలిబన్లు జరిపిన కాల్పుల్లో 148 మంది చనిపోయారు. వారిలో 140 మంది విద్యార్థులున్నారు. 130 మంది గాయాలపాలయ్యారు.



జి. వెంకటస్వామి



**డిసెంబర్ 30**

**○ భారత జట్టు కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. 33 సంవత్సరాల ధోనీ భారత్ తరపున 90 టెస్టులు ఆడాడు. దేశం తరపున టెస్ట్ క్రికెట్ ఆడిన 251 వ్యక్తి. 2005 డిసెంబర్ 2న శ్రీలంకకు వ్యతిరేకంగా చెన్నైలో తొలి టెస్ట్ ఆడాడు. 2014 డిసెంబర్ 26న ఆస్ట్రేలియాకు వ్యతిరేకంగా మెల్బోర్న్ చివరి మాచ్ ఆడాడు. టెస్ట్‌ల్లో 39.09 సగటుతో 4,876 పరుగులు చేశాడు. దీనిలో 6 సెంచరీలు, 33 అర్థ సెంచరీలు ఉన్నాయి. ధోనీ అత్యధిక స్కోరు 224. టెస్ట్ మ్యాచ్‌ల్లో 256 క్యాచ్‌లు, 38 స్టంపింగ్ చేశాడు. 2008లో టెస్ట్ కెప్టెన్సీ చేపట్టిన ధోనీ 60 టెస్టుల్లో భారతకు సారథ్యం వహించాడు.**

## 17

○ టిఎస్‌పిఎస్సీ తొలి ఛైర్మన్‌గా ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, కమిషన్ సభ్యులుగా మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, ప్రభుత్వోద్యోగి మతీఉద్దీన్, ఉద్యోగ సంఘాల నేత సి. విఠల్ నియమితులయ్యారు.

## 18

○ ముంబయి దాడుల ప్రధాన సూత్రధారి, లష్కరే తోయిబా ఆపరేషన్స్ కమాండర్ జకీ ఉర్ రెహ్మాన్ లఖ్వీ కి పాకిస్థాన్ న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడంపై భారత్ అభ్యంతరం తెలపడంతో పాకిస్థాన్ అతడిని తిరిగి నిర్బంధంలోకి తీసుకుంది.

○ గాంధేయవాది, భూమి హక్కుల పోరాట యోధుడు చునీభాయ్ వైద్య(97) అనారోగ్యంతో అహ్మదాబాద్‌లో మరణించారు. ఆయన స్వాతంత్ర్య పోరాటంలోను, భూదాన్ ఉద్యమంలోను పాల్గొన్నారు.

○ ఢిల్లీ కేంద్ర సాహిత్య అకాడమీ 22 భాషల్లో పురస్కారాలను ప్రకటించింది. తెలుగులో 'మన నవలలు - మన కథానికలు' రచనకు ప్రముఖ తెలుగు రచయిత, విమర్శకుడు డాక్టర్ రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి ఉత్తమ విమర్శకుడిగా ఈ పురస్కారానికి ఎంపికయ్యారు.

○ తమిళనాడులోని ఆనంద వికటన్ మ్యాగజైన్ ఛైర్మన్, సంపాదకుడు ఎస్. బాలసుబ్రమణియన్(78) చెన్నైలో మరణించారు. 33 ఏళ్లుగా ఆయన ఈ పత్రికకు సంపాదకులుగా ఉన్నారు.

○ నల్లధనం చలామణి, పన్ను ఎగవేతను అడ్డుకోవడానికిగాను సెబీ 260 అను మానిత సంస్థలు, సంబంధిత వ్యక్తులను సెక్యూరిటీ మార్కెట్ల నుంచి నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

○ దేశవ్యాప్తంగా దాదాపు 1.17 కోట్ల మంది ప్రజలు ఫ్లోరోసిస్ సమస్యతో బాధపడుతున్నారని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జె.పి.నడ్డా లోక్‌సభలో వెల్లడించారు. ఈ సమస్య రాజస్థాన్‌లో అధికంగా ఉండగా, తర్వాత స్థానాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయి.

○ పంచారామాల్లో ఒకటైన గుంటూరు జిల్లా అమరావతిని వారసత్వ నగరంగా కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. 2006లో జరిగిన కాలచక్ర ఉత్సవాల్లో అమరావతి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.

## 19

○ భారత గూఢచార సంస్థ 'రిసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్' అధిపతిగా ప్రభుత్వం రాజిందర్ ఖన్నాను నియమించింది. ప్రస్తుతం ఆయన ప్రస్తుతం 'RAW' ప్రత్యేక కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.

○ బ్రిస్బేన్‌లో టీమిండియాతో జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా 4 వికెట్ల తేడాతో నెగ్గింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఆస్ట్రేలియా క్రీడాకారుడు స్మిత్ నిలిచాడు.

○ శాస్త్రవేత్తలు 'రాచెటింగ్ పాకెట్ రెంచ్' అనే హార్డ్‌వేర్ ద్వారా తొలిసారిగా అంతరిక్షంలోకి ఇ-మెయిల్ చేశారు. అంతరిక్షంలో ఉన్న త్రీడి ప్రింటర్ దీన్ని ముద్రించి వ్యోమగాములకు అందించింది. ఈ ప్రింటర్‌ను 'మేడ్ ఇన్ స్పేస్' అనే సంస్థ రూపొందించింది.

○ 'కబడ్డీ ప్రపంచకప్ - 2014' విజేతలుగా భారత పురుషుల, మహిళల జట్లు నిలిచాయి. బాదల్‌లో జరిగిన ఈ టోర్నీలో పురుషుల జట్టు 45-42తో పాకిస్థాన్‌ను, మహిళల జట్టు 36-27తో న్యూజిలాండ్‌ను ఫైనల్లో ఓడించి వరుసగా పురుషుల జట్టు అయిదోసారి, మహిళల జట్టు నాలుగోసారి విజేతలుగా నిలిచాయి.

○ హోంశాఖలోని ప్రత్యేక కార్యదర్శి ప్రకాష్ మిశ్రాను ప్రభుత్వం సిఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా నియమించింది.

○ పాత పట్టణాలను పునరుత్తేజితం చేసి, సంరక్షించే లక్ష్యంతో వారసత్వ పట్టణాభివృద్ధి పథకాన్ని ప్రారంభించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ పట్టణాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి, తెలంగాణలోని వరంగల్‌తో పాటు వివిధ రాష్ట్రాల్లోని నగరాలు అమృత్‌సర్, వారణాసి, గయ, పూరీ, అజ్మీర్, వెలన్కన్ని, మథుర, కాంచీపురం, ద్వారక, బదామీ ఉన్నాయి.



రఘువరన్‌దాస్

## 20

○ పునర్వ్యవస్థీకరించిన జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ(ఎన్‌డిఎంఏ)లో ముగ్గురు నిపుణుల నియామకానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. విపత్తుల నష్టాల తగ్గింపు నిపుణుడు కమల్ కిషోర్, విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ ఎన్.సి.మార్వాహ్, బాబా అణు పరిశోధన కేంద్రంలో ఆరోగ్యం, భద్రత, పర్యావరణ గ్రూప్ డైరెక్టర్ డి.ఎన్ శర్మ పేర్లను ప్రధాని మోడీ ఆమోదించారు.

○ వెస్టిండీస్ వన్డే జట్టు కొత్త కెప్టెన్‌గా పేసర్ జాసన్ హోల్డర్ నియమితుడయ్యాడు.

○ స్పానిష్ ఫుట్‌బాల్ క్లబ్ రియల్ మాడ్రిడ్ జట్టు క్లబ్ వరల్డ్ కప్ విజేతగా నిలిచింది.

○ బ్యాడ్మింటన్ సీజన్ ముగింపు టోర్నమెంట్ వరల్డ్ సూపర్ సిరీస్ ఫైనల్స్‌లో చెన్‌లాంగ్(చైనా), తాయ్ జుయింగ్ (చైనీస్ తైపీ) వరుసగా పురుషుల, మహిళల సింగిల్స్ విభాగాల్లో విజేతలుగా నిలిచారు.

○ భారత గోల్ఫ్ క్రీడాకారుడు అర్జున్ అత్వాల్ దుబాయ్ ఓపెన్ అంతర్జాతీయ గోల్ఫ్ టైటిల్‌ను నెగ్గాడు. జపాన్‌లో జరిగిన ఈ పోటీలో మంచుతో కూడిన 1326 మీటర్ల ట్రాక్‌పై శివకేశవన్ 49.934 సెకన్లలో గమ్యానికి చేరి రెండో స్థానంలో నిలిచాడు.

○ సచిన్ టెండూల్కర్ 2015 వన్డే ప్రపంచ కప్ ప్రచారకర్తగా ఎంపికయ్యాడు. ప్రపంచకప్ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన రికార్డున్న సచిన్‌కు ఐసిసి ఈ బాధ్యతలు అప్పగించింది.

○ 2014 -15 సంవత్సరానికి కాంట్రాక్టులు పొందే ఆటగాళ్ల జాబితాను బిసిసిఐ విడుదల చేసింది. గ్రేడ్-ఎలోని ఆటగాళ్లకు బిసిసిఐ ఏడాదికి కోటి రూపాయలు చెల్లిస్తుంది. గ్రేడ్-బి ఆటగాళ్లకు రూ. 50 లక్షలు, గ్రేడ్ - సి ఆటగాళ్లకు రూ. 25 లక్షలు చెల్లిస్తుంది.

## 21

○ కేంద్ర మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జి. వెంకటస్వామి(85) హైదరాబాద్‌లో మరణించారు. కార్మికులు, పేదల అభ్యున్నతి కోసం ఈయన కృషి చేశారు. గుడిసెల సంఘాన్ని ఏర్పాటు చేసిన గద్దం వెంకటస్వామి పేరును గుడిసెల వెంకటస్వామిగా మార్చుకున్నారు.

## 23

○ ప్రముఖ సినీ దర్శకుడు బాలచందర్ మరణించారు. ఈయనకు ఎనిమిది జాతీయ పురస్కారాలు లభించాయి. ఈయన 12 ఫిలింఫేర్‌లు, రెండు నంది అవార్డులు అందుకొన్నారు.1987లో పద్మశ్రీ లభించింది. 2008లో జీవిత సాఫల్య పురస్కారం, 2011లో దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకొన్నారు. అంతులేని కథ, ఆకలిరాజ్యం, మరో చరిత్ర, రుద్రవీణ వంటి ప్రఖ్యాత చిత్రాలను ఈయన నిర్మించారు.

## 24

○ భారత జనతాపార్టీ అగ్రనేత, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి, విద్యారంగానికి దిశానిర్దేశం చేసిన పండిత మదన్ మోహన్ మాలవ్యలకు అత్యున్నత 'భారతరత్న' పురస్కారం లభించింది.

○ కోల్ ఇండియా సిఎండిగా ఎస్. భట్టాచార్య (ఐఎఎస్ అధికారి) నియమితులయ్యారు.

## 25

○ భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జన్మదినాన్ని 'సుపరిపాలనా దినం'గా జరపాలని కేంద్రం నిర్ణయించింది.

## 26

○ పాకిస్థాన్‌లోని ఖైబర్ ఏజెన్సీ వద్ద భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లో, పెషావర్ ఊచకోత సూత్రధారి, తాలిబన్ కమాండర్ సద్దాం మరణించాడు.

## 27

○ పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా లింగాల నర్సింహారెడ్డి(ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి) ఎంపికయ్యారు.

○ హైదరాబాద్ స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా, బౌలింగ్ చేయకుండా బిసిసిఐ నిషేధం విధించింది. బౌలింగ్‌శైలిని మెరుగుపరచుకొనేందుకుగాను చెన్నై పునరావాస కేంద్రానికి హాజరుకావాలని ఆదేశించింది.

○ భారత ఫుట్‌బాల్ కెప్టెన్ సునీల్ ఛెత్రికి వరసగా రెండోసారి 'ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది.

○ ప్రముఖ బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్‌కు అక్కినేని నాగేశ్వరరావు జాతీయ పురస్కారం లభించింది.

## 28

○ ఇండోనేషియా నుంచి సింగపూర్‌కు బయలుదేరిన ఎయిర్ ఏషియా విమానం గగనతలంలో ప్రయాణిస్తూ అదృశ్యమయింది. ఈ విమానంలో 155మంది ప్రయాణీకులు, ఏడుగురు సిబ్బంది ఉన్నారు.

○ జార్ఖండ్ సిఎంగా బిజెపి నేత రఘువరన్‌దాస్ ప్రమాణస్వీకారం చేశారు. దీనితో ఈయన రాష్ట్ర పదో ముఖ్యమంత్రిగానే కాకుండా తొలి గిరిజనేతర సిఎంగా గుర్తింపు పొందారు.

○ ప్రముఖ భారతీయ అమెరికన్ ఫోటో జర్నలిస్ట్ రాజన్ దేవదాస్ మరణించారు. ఈయన భారత- అమెరికా సంబంధాల్లోని పలు కీలక ఘట్టాలను ఫోటోలు తీసి ప్రశంసలు అందుకొన్నారు. ఈయనకు పద్మశ్రీ అవార్డు కూడా లభించింది.

## 29

○ ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యానికి కన్నడ నటసామ్రాట్ విష్ణువర్ధన్ స్మారక పురస్కారం లభించింది.

## 30

○ ప్రముఖ పాత్రికేయుడు రామన్ మెగసెసె అవార్డు గ్రహీత బీజీ వర్గీస్ మరణించారు.

○ భారత క్రికెట్ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోని, టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించాడు.

## 31

○ కొలీజియం వ్యవస్థకు బదులుగా ఎన్‌జెఏసి(జాతీయ న్యాయ నియామకాల కమిషన్)ని ఏర్పాటు చేసేందుకుగాను ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆమోదం తెలిపారు.

○ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌కు ఆర్. కోటీశ్వరన్, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్‌కు అనిమేశ్ చౌహాన్, విజయా బ్యాంక్‌కు కిశోర్ కుమార్ సాన్సి, యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు పి. శ్రీనివాస్‌ను ఎండి-సిఇఓగా ప్రభుత్వం నియమించింది.

○ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ రాధాకృష్ణన్ పదవీ విరమణ చేయడంతో తాత్కాలిక ఛైర్మన్‌గా శైలేష్ నాయక్ నియమితులయ్యారు.

○ రైల్వే బోర్డు నూతన ఛైర్మన్‌గా ఎకె. మిత్తల్ నియమితులయ్యారు.





**○ బాలల హక్కుల కోసం పోరాటాలు చేసిన కైలాష్ సత్యార్థి, పాకిస్థాన్‌కు చెందిన మలాలా నోబెల్ శాంతి బహుమతిని అందుకున్నారు.**

PDF COMPILED BY INFOTHIRST